# నిడ్జింత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్



**మద్దూరు మేజర్ న్యూస్ :** కొత్తపల్లి మండలంలోని నిడ్జింత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ శనివారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల లో విద్యార్థులకు అందిస్తున్న అల్పాహారం నాణ్యత గురించి విద్యార్థు లను అడిగి తెలుసుకున్నారు. అల్పాహారం సరైన సమయానికి అందుతుందా లేదా అని ఆరా తీశారు. అల్పాహారం నాణ్యతగా లేకపోతే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం ఏర్పాటు చేయాలన్నారు. పదో తరగతి విద్యార్థుల గత సంవత్సరం ఫలితాలను ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.ఈ సంవత్సరం కూడా మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి విద్యార్థుల తరగతి పరిశీలించి సబ్జెక్టు వారీగా పురోగతిని అడిగి, ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్సీ గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో ముఖా ముఖీ ప్రశ్నలను అడిగి వారి విషయ పరిజ్ఞానాన్ని పరిశీలించారు. అనంతరం ఉన్నత పాఠశాల లో ఏర్పాటు చేసిన పేరెంట్ టీచర్ మీటింగ్ లో తల్లిదండ్రుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. బయో పార్క్ లో నాటిన మొక్కలను, వాటి పరిరక్షణ గురించి ఉపాధ్యాయులు విద్యార్థులతో మమేకమయ్యారు. పూర్తి స్థాయిలో పార్క్ ను సంసిద్ధం చేయాలన్నారు.అందుకు తగిన నీటి ఏర్పాటు చేసుకోవాలన్నారు. బోరు విషయమే ఉపాధ్యాయులు అడిగిన వెంటనే గ్రామ కార్యదర్శి,ఎంపీడీఓ ను దానికి సంబంధించి తగిన ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పాఠశాలలో శనివారం విద్యార్థులు ధరించిన ప్రత్యేక స్పోర్ట్స్ డ్రెస్ విషయమై ప్రశంసించారు. ఎంపీడీఓ కృష్ణారావు, గ్రామ కార్యదర్శి వెంకటేష్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయలు విధ్యార్థులు పాలోన్నారు,

# అమరచింత అభివృద్ధికి కృషి చేస్తా

## - ఎంపీ. డీకే. అరుణ

## - ఎంపీ ల్యాండ్స్ నిధులతో ఐమాక్స్ ఎల్ఈడి లైట్స్ ప్రారంభం



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మండల అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే. అరుణ అన్నారు. శనివారం అమరచింత మున్సిపాలిటీ లోని ఏడవ వార్డులో ఎంపీ లాండ్స్ రెండు లక్షల రూపాయల నిధులతో ఐమాక్స్ ఎల్ఈడి లైట్లును డీకే. అరుణ ప్రారంభించారు. ఈ సందర్భంగా డీకే. అరుణ మాట్లాడుతూ పార్లమెంట్ పరిధిలో వచ్చే నిధులతో అమరచింతను అభివృద్ధి చేయుటకు కృషి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. మరచింత మున్సిపాలిటీలో ప్రజలకు దాహార్తిని తీర్చేందుగాను ఇంతకుముందే అమృత్ 2.0 కింద పనులను చేపట్టడం జరిగిందని ఈమె అన్నారు. పట్టణంలో ప్రజలకు మంచినీటి ఎద్దడి లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కు అరుణ ఆదేశించారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని పార్లమెంటు సమావేశంలో తాను చర్చించినట్లు తెలిపారు. కర్ణాటకలో మాదిగ తెలంగాణలో కూడా వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు తనవంతుగా కృషి చేస్తానని వాల్మీకులకు డీకే అరుణ హామీ ఇచ్చారు. మండల పరిధిలోని గ్రామాలలో సిసి రోడ్లు, ఆర్వో ప్లాంట్లు, కమ్యూనిటీ హాళ్లకై నిధులను మంజూరు చేయుటకు కృషి చేస్తానని అరుణ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే నిధులతో ప్రజలందరూ సహకరించాలని అరుణ కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి, ఉమ్మడి జిల్లా బిజెపి నాయకురాలు పద్మజా రెడ్డి, నారాయణపేట బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్, జిల్లా నాయకులు మేర్వరాజు, నరాల నారాయణ, అశోక్ కుమార్, క్యామ భాస్కర్, మంగ లావణ్య, దుబాయ్ వెంకటేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, మాజీ కౌన్సిలర్ పారుపల్లి ఉషారాణి, తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న సహాయక చర్యలు

## - డిజాస్టర్ అండ్ మేనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్

## - జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ శనివారం ఎస్-ఎల్‌బీసీ టన్నెల్ ఆఫీస్ వద్ద డిజాస్టర్ అండ్ మేనేజ్మెంట్ ప్రత్యేక కార్యదర్శి అరవింద్ కుమార్‌తో కలిసి సహాయక బృందాల ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో సహాయక చర్యల పురోగతిని సమీక్షించి, అవసరమైన మార్పులను అమలు చేస్తున్నట్లు, సహాయక బృందాల ఉన్నతాధికారులు ప్రతిరోజు టన్నెల్ లోపల ప్రమాద ప్రదేశాన్ని చేరుకొని సహాయక బృందాలకు చేయవలసిన పనిపై మార్గనిర్దేశం చేస్తూ, సహాయక బృందాల మధ్య సమన్వయంతో పనులు వేగంగా జరిగేటట్లు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎస్ ఎల్ బి సి లోపల కొనసాగుతున్న సహాయక చర్యలను మరింత వేగవంతం చేసేందుకు అత్యాధునిక రోబోటిక్ పద్ధతులను ఉపయోగిస్తున్నారు. అన్వి సంస్థ అభివృద్ధి చేసిన అటానమస్ హైడ్రాలిక్ పవర్డ్ రోబో ద్వారా, 30 హెచ్ పి సామర్థ్యం గల పంపుతో అనుసంధానమైన వాక్యూమ్ ట్యాంక్ ఉపయోగించి నీటితో కూడిన బురద మరియు మట్టిని తొలగించనున్నట్లు, తెలిపారు.టన్నెల్‌లో 24 గంటలు నిరంతరాయంగా సహాయక చర్యలు కొనసాగుతున్నట్లు ప్రమాద ప్రదేశంలో చిక్కుకున్న వారిని, గుర్తించేందుకు అన్ని ప్రయత్నాలు వేగంగా జరుగుతున్నట్లు వివరించారు. టన్నెల్‌లోని నీటిని తొలగించేందుకు డీ-వాటరింగ్ ప్రక్రియ కొనసాగుతుండగా, ఆధునిక పరికరాలు మరియు రోబోట్లను ఉపయోగించి శరవేగంగా సహాయక చర్యలు చేపడుతున్నట్లు తెలియజేశారు. ప్రభుత్వ అధికారులు, సహాయక బృందాలు, ప్రత్యేక బృందాలు సమన్వయంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. సహాయక చర్యల పురోగతిని సమీక్షించి, అవసరమైన మార్పులను అమలు చేస్తూ, సహాయక చర్యలను వేగవంతం చేయడం కోసం భద్రతా నిపుణుల పర్యవేక్షణలో పనులు కొనసాగిస్తు, సహాయక చర్యలకు ప్రభుత్వ యంత్రాంగం నిరంతరం సహాయ సహకారాలు అందిస్తున్నట్లు వివరించారు. ప్రత్యేకంగా, ఆక్సిజన్ సరఫరా, వైద్య సేవలు, ఆహారం, మంచినీరు వంటి అవసరాలను నిరంతరం అందుబాటులో ఉంచేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. టన్నెల్ లోపల పని చేసే బృందాల భద్రతను ప్రాధాన్యంగా తీసుకుని, అత్యవసర అవసరాలపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నట్లు అధికారులు తెలిపారు. అనంతరం లిక్విడ్ రింగ్ వ్యాక్యూమ్ పంప్, వాక్యూమ్ ట్యాంక్ తో కూడిన మిషన్ పనితీరును పరిశీలించిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఈ సమీక్ష సమావేశంలో ఆర్మీ అధికారులు పరీక్షత్ మేహార, సింగరేణి మైండ్స్ రెస్క్యూ జనరల్ మేనేజర్ బైద్య, ఎన్డీఆర్ఎఫ్ అధికారులు నిరంజన్, డాక్టర్ హరీష్, జిఎస్ఐ అధికారులు తప్లియాల్, హైడ్రాధికారులు

మిగతా 2లో



సూర్య
www.suryaa.com
ఆదివారం
16 మార్చి 2025

## కొనసాగుతున్న సహాయక చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

కడవర్ డ్రాగ్స్ స్క్వాడ్, ర్యాట్ హెూల్ మైనర్స్, ఎస్ డి ఆర్ ఎఫ్, దక్షిణ మధ్య రైల్వే అధికారులు అన్వి రోబోటిక్స్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్మీ అధికారులు పరీక్షత్ మేహార, సింగరేణి మైండ్స్ రెస్క్యూ జనరల్ మేనేజర్ బైద్య, ఎన్డీఆర్ఎఫ్ అధికారులు నిరంజన్, డాక్టర్ హరీష్, జిఎస్ఐ అధికారులు తప్లియాల్, హైడ్రాధికారులు కడవర్ డ్రాగ్స్ స్క్వాడ్, ర్యాట్ హెూల్ మైనర్స్, ఎస్ డి ఆర్ ఎఫ్, దక్షిణ మధ్య రైల్వే అధికారులు పాల్గొన్నారు.

## పార్టీ కార్యాలయానికి పూర్వ వైభవం వస్తుంది బిఆర్ఎస్ నాయకుడు బాసు హనుమంతు నాయుడు



**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల బి.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయానికి మళ్లీ తప్పక పూర్వ వైభవం వస్తుందని బాసు హనుమంతు నాయుడు అన్నారు. శనివారం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని,పార్టీ నాయకులతో పరిశీలించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయం ఆవరణలో ఉన్న కంప చెట్లను మరియు,పలు మరమ్మతులను పరిశీలించి,త్వరగా మరమ్మతులను చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, పార్టీ కార్యకర్తలకు సూచించారు.

## రేపు ఎల్లుండి జిల్లా కలెక్టరేట్ ముందు అంగన్వాడీల ధర్నా, వంటవార్పు



**నారాయణపేట టౌన్ మేజర్‌న్యూస్:** అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని రేపు ఎల్లుండి రెండు రోజులపాటు ధర్నా 48 గంటల వంటవార్పు కార్యక విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి బలరాం పిలుపునిచ్చారు శనివారం రోజు నారాయణపేట ఐసిడిఎస్ సిడిపిఓ కార్యాలయంలో ఈ విషయమై వినతిపత్రం అందజేసి ఆయన మాట్లాడారు ఐసిడిఎస్ను నిర్వీర్యం చేసే పీఎం శ్రీ ని మొబైల్ సెంటర్స్ ను ,ఎన్ ఇ పి ని. వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు సమస్యలు పరిష్కారం కోసం నా నారాయణపేట జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్కు దగ్గర రెండు రోజులపాటు జరిగే వంట వార్పు కు ధర్నా కార్యక్రమంలో నాం నారాయణపేట ప్రాజెక్టులోని అంగన్వాడీ టీచర్లు మినీ టీచర్లు ఎ హెల్పార్లు అందరూ పాల్గొంటు న్నట్లు సి డి పి ఓ కు ఇచ్చిన వినతి పత్రంలో వారు పేర్కొన్నారు ఈ వినతి పత్రం అందజేసిన వారిలో సుజాత అనిత సుమిత్ర భాగ్యలక్ష్మి తదితరులు ఉన్నారు

## ఆకలి బువ్వ సేవా సమితికి బియ్యం వితరణ



**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** మండలంలోని చిన్న వడ్డేమాన్ గ్రామంలో నిరుపేదలకు అన్నదానం చేస్తున్న ఆకలి బువ్వ సేవాసమితికి దాతలు బియ్యమును నిర్వాకులు రాజేందర్ కు అందజేశారు పేదల కు సహాయం చేయడం ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలని ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం మునిమోక్షం నర్సిములు అన్నారు. నర్సింహులు 25 కేజీలు, దేవరకద్ర కు చెందిన నరేందర్, 25 కేజీ లు, నితీష్ 25 కేజీ ల సోన్నామసూరి బియ్యాన్ని అందించారు . అనంతరం సేవాసమితిలోని పేద వృద్ధులకు అన్నదానం వడ్డించారు. ఈ సందర్భంగా దాతలకు సేవా సమితి వ్యవస్థాపకులు వడ్డేమాన్ రాజేంద్ర ధన్యవాదములు తెలిపారు. ఆకలి బువ్వ సేవా సమితి సహాయం చేసేందుకు దాతలు ముందుకు రావాలని ఆయన కోరారు.

## భవిష్యత్తు అంతా కృత్రిమమీదే



**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్:** భవిష్యత్ అంతా కృతిమమీదే విద్యార్థులందరు తెలుగు, గణితం పాఠ్యంశాలను చక్కగా అర్థం చేసుకుంటు విద్యాభివృద్ధిలో ముందంజ వేయాలని చిన్న చింతకుంట పాఠశాల కాంప్లెక్స్ జిహెచ్ఎం మాధవి కోరారు. శనివారం మండలంలోని ఉంద్యాల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఎఫ్ ఎల్ ఎక్స్- ఏ ఎక్స్ ఎల్ (ఏ ఐ )ల్యాబ్ ను ఆమె ప్రారంభించారు. ప్రభుత్వ పాఠ శాలలో కృతిమ మేధ కూడిన కంప్యూటర్ భోదన చేయడం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయించిపేద విద్యార్థులభవిష్యత్‌కు మంచి మార్గాన్ని చూపించిందన్నారు. ఉంద్యాల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ రెడ్డి, ఉంద్యాల పిఎస్ హెచ్ ఎమ్ ఉదయ భాస్కర్, ఎ ఎ పి సి చైర్మన్ వసంత, పాఠశాల ఉపాధ్యాయులు స్వాతి, తిరుపతమ్మ, స్వర్ణలత, శివాని, మరియు సి ఆర్ పి ప్రవీణ్ విద్యార్థుల తల్లి తండ్రులు, విద్యాభిమానులు పాల్గొనడం జరిగింది.

## బ్రహ్మర్షి సుబాష్ పత్రీజీకి పాలాభిషేకం చేసిన ధ్యాన యోగులు నూనె సుబ్బారావు



**ధరూర్ మేజర్ న్యూస్** మండల పరిధిలోని జాంపల్లి గ్రామంలో బ్రహ్మర్షి సుభాష్ పత్రీజీ కి పాలాభిషేకం చేసిన ధ్యాన యోగులు సుబ్బారావు మాట్లాడుతూ ధ్యానం వలన లాభాలు తెలియజేస్తూ నిరంతరం ధ్యాన సాధన చేయడం వల్ల నాడి మండల శుద్ధి జరిగి శారీరక ఆరోగ్యం మానసిక ప్రశాంతత నిత్య నిత్య వివేకం బుద్ధి కుశలత ఆర్థిక సంక్షేమం మిత్రలాభం ఆధ్యాత్మిక శాస్త్ర విజ్ఞానం దివ్య దృష్టి ప్రాప్తి దివ్యజ్ఞాన ప్రకాశం ఆత్మ సాక్షాత్కార ప్రాప్తిసిద్ధిస్తుంది. ధ్యానం చేసే పద్ధతి సుఖాసనంలో కూర్చొని చేతిలో రెండు కలిపి కాళ్ళు కళ్ళు రెండు మూసుకొని సహజంగా సరళంగా జరిగే ఉత్సవాస నిత్వాసనను గమనిస్తూ ఉండాలి ఏ దేవతా రూపాన్ని ఏ గురు రూపాన్ని ఊహించుకోరాదు ఏ దైవం నామస్మరణ చేయరాదు ఆలోచనలు వస్తున్నా శ్వాస మీదే ధ్యాస ఉంచాలి అలా చేస్తే క్రమ మనసు శూన్యం అవుతుంది అదియే ధ్యాన స్థితి ఎవరి వయస్సు ఎంత ఉంటుందో కనీసం అన్ని నిమిషాలు తప్పనిసరిగా రోజుకి రెండుసార్లు ధ్యానం చేయాలి. శాకాహారమే మానవుల సరియైన ఆహారం జీవహింస మహా పాపం హయింసో పరమో ధర్మ దేవతలు జంతువులను గౌరవించి వాటిని వాహనాలుగా చేసుకున్నారు. దేవతల పేరు మీద జరిపే జంతు బలులు అనేవి అనాగరికత మూర? ఆచారాలు మరియు మూఢవిశ్వాసాలు. ఆ మూగ జీవులు వాటి వాటి జీవన పరిమాణం కోసం జన్మించిన ఆత్మ స్వరూపలే తప్ప మన ఆహారం కోసం పుట్టలేదు. అన్న స్ఫూర్తితో జీవించడమే సరి అయిన మరి శాస్త్రీయమైన జీవన విధానం. కనుక ప్రతి మనిషి హింసను వదలి, అహింసను పాటించడం ద్వారా మహాత్ముడు అవుతాడు. ధ్యానం ద్వారా దైవత్వం వైపుకు ప్రయాణించగలడు.

## దళిత జర్నలిస్టులు ఐక్యంగా ఉండాలి



**గద్వాల మేజర్ న్యూస్:** దళిత జర్నలిస్టులంతా ఐక్యంగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలని టిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు ఆర్ కిషోర్ తెలిపారు. దళిత జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర మహాసభలపై చర్చా వేదిక కార్యక్రమం శనివారం జిల్లా కేంద్రంలోని జమ్మలమ్మ ఆలయం సమీపంలో ఎస్వీఆర్ ఫంక్షన్ హాల్ లో రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కాశపోగు జాన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్ కిషోర్ హాజరై మాట్లాడారు. ఒక లక్ష్యంతో ఏర్పాటు చేసుకున్న దళిత జర్నలిస్ట్ ఫోరం కు దళిత సంఘాలు అండగా నిలవాలని కోరారు. దళిత జర్నలిస్ట్ ఫోరంకు నా వంతు సహాయ సహకారాలు అందిస్తూ ఎప్పుడు వారి వెన్నంటే ఉంటానని తెలిపారు. గ్రామాలలో ఎమ్మార్పీఎస్ ను ప్రజలు ఎలా ఆదరించారో దళిత జర్నలిస్ట్ ఫోరంను అలాగే ఆదరించాలని పేర్కొన్నారు. దళిత జర్నలిస్ట్ ఫారం వ్యవస్థాపక అధ్యక్షులు కాశపోగు జాన్ మాట్లాడుతూ రాష్ట్రంలోని 33 జిల్లాల్లో ఉన్న దళిత జర్నలిస్టు ఫోరం సభ్యులకు ఈసారి అక్రిడేషన్ మెంబర్షిప్ ఇచ్చేలా ప్రభుత్వానికి లేఖ రాస్తామన్నారు. వార్తలపరంగా దళిత జర్నలిస్టులపై ఏదైనా దాడులు జరిగితే వారి వెంట ఉండి దాడులకు పాల్పడిన వారిని శిక్షించేలా అధికారులపై ఒత్తిడి తెస్తామని చెప్పారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు ఉపాధ్యక్షులు జిల్లా అధ్యక్షులు ఉపాధ్యక్షులను ఘనంగా సన్మానించారు

## విశ్వహిందూ పరిషత్ నూతన కమిటీ ఎన్నిక



**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలోని శ్రీ పడమటి ఆంజనేయస్వామి దేవాలయంలో విశ్వహిందూ పరిషత్ సమావేశము నిర్వహించి ముందుగా భరతమాత చిత్రపటానికి పూలమాలవేసి పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్, బజరంగదళ్ జిల్లా ప్రతినిధులు మాట్లాడుతూ హైందవ చైతన్యమే భారత సంక్షేమ అని, విశ్వజన సంక్షేమమే విశ్వహిందూ పరిషత్ లక్ష్యమని అన్నారు. భజరంగ్ దళ్ కార్యకర్తలు హిందూ ధర్మ పరిరక్షణ, గో సంరక్షణ, మతమార్పిడుల నిరోధం, ధ్యేయంగా హిందూ ధర్మ పరిరక్షణకు కంకణ బద్దులై పనిచేయాలనిసూచించారు. అనంతరం బజరంగ్ దళ్ మక్తల్ ప్రఖండ,మక్తల్ మండల,పట్టణ కమిటీ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. బజరంగ్ దళ్ మక్తల్ ప్రఖండ సంయోజక్‌గా రాహుల్,ప్రఖండ సహ సంయోజక్ గా శివ,ప్రఖండ సహా సంయోజక్ గా మూర్తి,ప్రఖండ గోరక్ష సంయోజక్ గా అనిల్,ప్రఖండ విద్యార్థి సంయోజక్ గా మణికంఠ,ప్రఖండ సప్తయిక్ మిలాన్ సంయోజక్‌గా నాగరాజు,ప్రఖండ బలో పాసన్ సంయోజక్ గా బొంబాయి శ్రీను,ప్రఖండ సురక్ష సంయోజక్‌గా అక్షయ్ లను ఎన్నుకున్నారు. బజరంగ్ దళ్ మక్తల్ మండలం కమిటీ మండల సంయోజక్‌గా రామాంజనేయులు, మండల సాహ సంయోజక్‌గా శంకర్, మండల గోరక్ష ప్రముక్ గా శ్రీనివాసులు, మండల విద్యార్థి ప్రముక్‌గా ఆనంద్, మండల సురక్ష ప్రముక్ గా నాగరాజు, మండల బలో పాసణ ప్రముక్‌గా కర్ణ లింగం మక్తల్ నగర ప్రముక్ గాశ్రీను, నగర సాహ ప్రముక్ గా అంజిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికలు విశ్వహిందూ పరిషత్ జిల్లా గౌరవ సలహా సభ్యులు వి.భీమ్ రెడ్డి, విశ్వహిందూ పరిషత్ జిల్లా సహా కార్యదర్శి డి.భాస్కర్ రెడ్డి, బజరంగ్ దళ్ జిల్లా సంయోజక్ శ్రావణ్ కుమార్. బజరంగ్ దళ్ జిల్లా సహ సంయోజక్ పసుపుల భీమేష్, విశ్వహిందూ పరిషత్ మక్తల్ నగర అధ్యక్షులు వాకిటి భీమన్న మార్గదర్శకత్వంలో జరిగింది. ఎన్నికైన నూతన సభ్యులకు పట్టణ ప్రముఖులు, ప్రజలు శుభాభినందనలు తెలియజేయడం జరిగింది.

## ఘనంగా మాన్యవర్ కాన్సీరాం 91వ జయంతి



**మక్తల్ మేజర్ న్యూస్** బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మాన్యవర్ కాన్సీరాం 91వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అసెంబ్లీ ఇంచార్జ్ పాలెం వెంకటయ్య మాట్లాడుతూ మాన్యవర్ కాన్సిరాం 1934 పంజాబ్ రాష్ట్రంలోని కవాస్పూర్ అనే గ్రామంలో జన్మించారని ఆయన ఉద్యోగరీత్యా మహారాష్ట్రలోని పూణేలో ఇఆర్‌డిఎల్ అనే కంపెనీలో సైంటిస్ట్ గా పని చేసేవారు. అని అంబేద్కర్ జయంతి గౌతమ బుద్ధుని జయంతి సెలవు దినాలుగా ప్రకటించాలని రాజస్థాన్ షెడ్యూల్డ్ కులానికి చెందిన ఒక ఉద్యోగి నిరసన కార్యక్రమాలు చేస్తే ఆయనను ఉద్యోగంలో నుండి సస్పెండ్ చేశారు అని దీనిపై కాన్సిరాం తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. 1978 డిసెంబర్ 6న బంసెఫ్ అనే సంస్థను 1981 డిసెంబర్ 6న డి ఎస్ 4 అనే సంస్థను నిర్మించారు. కార్గిల్ నుండి కన్యాకుమారి వరకు సైకిల్ యాత్ర పై బహుజనులనంత ఏకతాటిపై తీసుకురావడానికి విశేషమైన కృషి చేశారు. మహాత్మ జ్యోతిబాపూలే పెరియర్ రామస్వామి డాక్టర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగింపులో భాగంగా 97% బహుజన కులాలు రాజ్యాధికారానికి దూరంగా ఉన్నారని వారందరినీ ఏకతాటిపైకి తీసుకురావడానికి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలను అగ్రవర్ణ పేదలను కలుపుకొని అందరికీ సమానమైన చట్టసభలో అధికారం కావాలని 1984లో బహుజన్ సమాజ్ పార్టీ ని బాబాసాహెబ్ అంబేద్కర్ పుట్టినరోజు ఏప్రిల్ 14న స్థాపించడం జరిగిందని తెలిపారు. బహుజనులందరిని ఏకతాటిపై తీసుకొచ్చి బీఎస్పీ వైపు ఓటు వేసేలా చేసి మాయావతి ని నాలుగు సార్లు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి గా చేయడం జరిగిందన్నారు. ఢిల్లీ కోటపై నీలి జెండా ఎగురవేయడం కాన్సీరామ్ కి ఘన నివాళి అన్నారు. అంబేద్కర్ సంఘం అధ్యక్షులు పృథ్వీరాజ్, జిల్లా కార్యదర్శి బండారి చంద్రశేఖర్, కృష్ణ మండల అధ్యక్షుడు నేరేటి మల్లికార్జున్, కార్యదర్శి ఎర్ర కృష్ణ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బూరుగుపల్లి లో ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** జడ్చర్ల మండల పరిధిలోని బూర్గుపల్లి గ్రామంలో శనివారం శివాంజనేయ దేవాలయకమిటీ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. చైర్మన్ గా కావలినాగులు , గౌరవఅధ్యక్షులు గా మాజీ సర్పంచ్ నరసింహ రెడ్డీ, కార్యనిర్వాహక అధ్యక్షులుగా కన్నయ్య,సలహాదారులుగా వేణు గోపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్, చెన్నయ్య, పెద్దగొల్ల మల్లేష్, కుర్వ శ్రీనివాస్ కార్యదర్శి గా పరమేష్,,బొల్లె లక్ష్మయ్య , కమిటీ సభ్యులుగా బూర్గుపల్లి కృష్ణ యాదవ్, గోరంట్ల మల్లేష్, గురువయ్య,బైకని రాములు, రామస్వామి,శంకర్, నరేందర్ కావలిశివ,,రాములు, నాగయ్య,,జంగయ్యశంకర్,కురు మూర్తి, గోరంట్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఆర్.టి.సి. కార్మికులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ



**నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్:** వేసవికాలం తీవ్రత దృష్ట్యా విధుల్లో నాగర్‌కర్నూల్ ఆర్.టి.సి డిపో పరిధిలోఉన్న డ్రైవర్ కండక్టర్లకు శనివారం నుండి మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ కార్యక్రమాన్నిడిపో మేనేజర్ యాదయ్య ఆద్వర్యంలో ప్రారంభించారు ఆర్టీసీ ఎండి సజ్జనార్ ఆదేశాల మేరకు మార్చ్ లోనే వేసవి తీవ్రత అధికంగా ఉన్నందున 15 మార్చ్ 2025 నుండి మజ్జిగ పంపిణీ చేయాలని నిశ్చయించినారు ఎం.డి ఆదేశాల మేరకు నాగర్‌కర్నూల్ బస్ స్టేషన్‌లో డిపో మేనేజర్ యాదయ్య విధుల్లో ఉన్న డ్రైవర్ కండక్టర్లకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేసినారు ఈ కార్యక్రమంలో డిపో %ు× 2 జీ.=%. రెడ్డి బస్ స్టేషన్ కంట్రోలర్ పి.ఎస్.రావు ఎ.డి.సిఏ. జయప్రకాష్ వి.ఎస్.నారాయణ మరియు డ్రైవర్, కండక్టర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీశైలం హైవే వాహనాల రాకపోకలపై సర్వే

**అచ్చంపేట మేజర్ న్యూస్ :** శ్రీశైలం హైవేపై వాహనాల రాకపోకలపై సర్వే నిర్వహించారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమ్రాబాద్ మండలం పరిధిలోని శ్రీశైలం హైవేలో7,668 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం చేపట్టనుంది. ప్రతిరోజు ఈ ప్రధాన రహదారి పై సగటును 7181 వాహనాలు రాకపోకలు సాగిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మన్ననూర్ చెక్ పోస్ట్ వరకు 6,880, నల్లమల అడవి ప్రాంతంలోని వటర్లపల్లి- ఈగలపెంట మధ్య7,005 వాహనాలు రాకపోకలు కొనసాగిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ రహదారిపై ఏపీలోనే శ్రీశైలానికి, శ్రీశైలం నుండి ఏపీకి ఎన్ని వాహనాలు వెళుతున్నాయో అధికారులు సర్వే నిర్వహిస్తున్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలేతెలంగాణ బీ.సీ గురుకులాలలో సీట్ల భర్తీకి నోటిఫికేషన్ విడుదల : ప్రిన్సిపాల్ ఎ.రష్మి



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** మహాత్మ జ్యోతిరావు పూలే తెలంగాణ బీ.సీ గురుకులాలలో మిగిలిపోయిన సీట్లకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు తాడూరు గురుకుల ప్రిన్సిపల్ ఎ. రష్మీ శనివారం ప్రకటనలో తెలిపారు 6.7.8.9 తరగతిలో 2025-2026 విద్యాసంవత్సరానికి మిగిలిన సీట్లు భర్తీ కోసం నోటిఫికేషన్ విడుదల అయిందని ఆమె తెలిపారు దరఖాస్తు చేసుకోవడానికి మార్చ్ 6/3/2025 నుండి మార్చ్ 31 వరకు ఉంటుందని తెలిపారు నోటిఫికేషన్ విడుదలైన డేట్ మార్చి 13 నోటిఫికేషన్ లాస్ట్ డేట్ మార్చి 31 పరీక్ష రుసుము 150 ఏప్రిల్ 20/4/2025 రోజున పరీక్ష ఉంటుంది కావలసిన స్వీకరణ పత్రాలు బోనఫైడ్. ఆధార్ కార్డు. అభ్యర్థి ఫోటో సంతకం ఫోన్ నెంబర్. ఈమెయిల్ ఐడి. కుల ధ్రువీకరణ పత్రము. ఉండాలని ఆమె సూచించారు 6వ తరగతి ప్రవేశానికి 12 సంవత్సరాలు ఉండాలి ఇందులో ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు రెండు సంవత్సరాలు సడలింపు ఉంటుందని ఆమె తెలిపారు

## నేడు పేట గోశాలలో శ్రీ కృష్ణుని విగ్రహ ప్రతిష్ట

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా కేంద్రంలో శక్తి పీఠం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సురభి గోశాల పంచమ వార్షికోత్సవం సందర్భంగా ఈ నెల 16న గోశాలలో శ్రీకృష్ణుని విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవం జరుగుతుందనీ శక్తి పీఠం అధిపతి డాక్టర్ శాంతానంద పురోహిత్ తెలిపారు.అలాగే పంచమ వార్షికోత్సవం సందర్భంగా మొట్టమొదటి సారిగా గోశాలలో ఇక కాలంలో గోమాత కళ్యాణం, గోమాత సీమంతం, గోవత్స దొలారోహనం,సురభి హెూమం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇట్టి భవ్యమైన ఉత్సవాలను తిలకించేందుకు తరలివచ్చి సకల దేవతల నివాసి అయిన గోమాత అనుగ్రహానికి పాత్రులై తరించాలని కోరారు.

## క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రభుత్వ ఉచిత వైద్య పరీక్షలు



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** మండలం పరిధిలోని కడుకుంట్ల గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక హాస్పిటల్‌లో క్షయ వ్యాధులకు ఆయాసం ఉబ్బసం సంబంధించిన వ్యాధుల కు గ్రామంలో ఎక్సరే టెస్టులు నిర్వహించారు. కడుకుంట్ల మెంటేపల్లి కిష్టగిరి గ్రామాలకు చెందిన దాదాపు 90 మందికి టెస్టులు చేయగా ఐదు మందికి పాజిటివ్ రావడం జరిగిందని వారికి టాబ్లెట్ మందులు అందజేశారు. జి చంద్రకళ %జష్టశీ%,టి జయప్రద సూపర్వైజర్, బి విద్యావతి %ఖఅఎ%, లక్ష్మీనారాయణ రేడియో గ్రాఫర్, కాజా రేడియో గ్రాఫర్, సురేందర్ గౌడ్ గ్రామ ఆశా కార్యకర్తలు సుమిత్ర సునీత సువర్ణ గ్రామస్తులు పాల్గొన్నారు.

# వినియోగదారుల హక్కుల పై విద్యార్థులకు అవగాహన



**నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్:** రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నాగర్ కర్నూల్ చైర్మన్ కం ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ స్టేషన్స్ జడ్జ్ డి రాజేష్ బాబు మరియు సెక్రెటరీ డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ శ్రీమతి జి సబితా వారి ఆదేశాల మేరకు ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా నాగర్‌కర్నూల్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్ద ముద్దునూరులో శనివారంఅవగాహన సదస్సు నిర్వహించారు సదస్సుకు ముఖ్యఅతిథిగా మధుసూదన్ రావు చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ హాజరై మాట్లాడుతూ ప్రతినిత్యం మనం పలు రకాలుగా వస్తువులను కొనుగోలు చేస్తాం కొనుగోలు చేసినప్పుడు దానికి సంబంధించిన బిల్లు వారంటీ గ్యారెంటీ పేపర్లను భద్రపరచుకోవాలి ఆ వస్తువు నాసిరకం అయినచో జిల్లా వినియోగదారుల ఫోరంను సంప్రదించి అట్టి వస్తువులను అమ్మిన డీలర్ మీద మరియు ఉత్పత్తిదారుల మీద కేసు వేయవచ్చు అన్నారు శ్రీ హర్షవర్ధన్ రావు అడ్వకేట్ మాట్లాడుతూ మనం ఆర్టీసీలో గాని రైలల్లో గాని విమానాల్లో గాని ప్రయాణించినప్పుడు మనం టికెట్ను భద్రపరచుకోవాలి మనకు అసౌకర్యం కలిగినచో వినియోగదారుల కేంద్రం ను సంప్రదించవచ్చు అన్నారు శ్రీరామ్ ఆర్య డిప్యూటీ చీఫ్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ మాట్లాడుతూ మన భారతదేశంలో ఎక్కువ శాతం జనాభా వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తాం ప్రతినిత్యం మనం విత్తనాలు ఎరువులు పెస్టిసైడ్స్ మొదలైన వస్తువులను కొంటాం కొన్నప్పుడు వాటికి సంబంధించిన బిల్లులు విత్తనాల కొన్ని శాంపిల్స్ మరియు దానికి సంబంధించిన కవర్ను భద్రపరచుకోవాలి అన్నారు కొన్ని సందర్భాల్లో విత్తనాలు వేసిన అవి మొలకెత్తవు మనకు ఆర్థికంగా నష్టం చేకూరుతుంది అప్పుడు మనం వినియోగదారుల ఫోరంను సంప్రదించి నష్టపరిహారం పొందవచ్చు రైతులు పంటలు వేసిన సమయంలో క్రాప్ ఇన్సూరెన్స్ చేయించుకుంటారు మనకు పంట నష్టపోయినట్లు అయితే మనకు గవర్నమెంట్ సర్వే ప్రకారం పంట నష్టం జరిగినట్లు నిర్ధారణ అయితే మనం ఇన్సూరెన్స్ కంపెనీలను సంప్రదించి వారి నుంచి నష్టపరిహారం పొందవచ్చు ప్రతి రైతు ఈ సదవకాశాన్ని తప్పక వినియోగించుకోవాలి ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యాదగిరి ఉపాధ్యాయులు ఉపాధ్యాయినీలు పాఠశాల విద్యార్థులు పత్రికా సోదరులు పాల్గొన్నారు

# దళితుల జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించాలి

### - కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు



**పాలమూరు మేజర్ న్యూస్:** చేవెళ్ల ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ అమలు చేయాలని, మార్చి19న ప్రవేశపెట్టనున్న రాష్ట్ర బడ్జెట్‌లో దళితుల జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించాలని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సీఐటీయూ జిల్లా కార్యాలయంలో జరిగిన ఆ సంఘం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఏటా 750 కోట్ల రూపాయలు అంబేద్కర్ అభయస్థం స్కీముకు ఇస్తామన్న మాట నిలబెట్టుకో లేదని, మూడు కార్పొరేషన్లు నియమిస్తామన్న మాట నీటిమూటలాగా మారిందని విమర్శించారు. కుల దురహంకార హత్యలు పెట్రేగిపోతున్నా పట్టించుకోవడం లేదని విమర్శించారు.కులాంతర వివాహితుల రక్షణ చట్టం కోరుతూ అసెంబ్లీ లో తీర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. ఏప్రిల్ నెలను మహనీయుల మాసంగా ప్రకటించి పూలే అంబేద్కర్ జన జాతర నిర్వహించనున్నట్లు చెప్పారు. కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఎం కురుమయ్య మాట్లాడుతూ జిల్లాలో అనేక ప్రాంతాల్లో నేటికీ కులవివక్ష కొనసాగుతుందని, దళితులకు దేవాలయ ప్రవేశం లేని గ్రామాలున్నాయని, దళితుల పట్ల చిన్నచూపు చూస్తు అవమాణిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సమావేశంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు అది విష్ణు, బాలరాజు, వెంకట్రాములు, నాగరాజు, మనోహర్ పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల బిక్షాటన

### - ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా జిల్లా కార్యదర్శి బి.నర్సిములు

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** పంచాయితీ కార్మికులకు వేతనాలు లేక నారాయణపేట జిల్లా కేంద్రంలో కార్మికులు బిక్షాటన చేశారు. అనంతరం తసిల్దార్, ఎంపీడీవో కార్యాలయల ముందు ధర్నా చేసి అధికారులకు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా జిల్లా కార్యదర్శి బి.నర్సిములు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా గ్రామపంచా యతీ కార్మికుల నాలుగు నెల ల పెండింగ్ లో ఉన్న జీతాల ను వెంటనే విడుదల చేయాల ని డిమాండ్ చేశారు, రాష్ట్ర వ్యాప్తంగా కార్మికులు అనేక పోరాటాలు ఉద్యమాలు నిర్వ హించిన ఫలితంగా డిసెంబర్ లో 139 కోట్లు విడుదల చేయగా కొన్ని నెలలకే సరి పోగా మళ్లీ యధావిధిగా రెండు మూడు నెలలుగా పెంటింగ్ లో మిగిలి పోయన్నారు. గ్రామపం చాయతీ మల్టీ పర్పస్ వర్కర్లకు ఇచ్చేది 9500 రూపాయలు. అది కూడా నెల నెల ఇవ్వకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పాలు అవుతున్నారు. కాయ కష్టం చేసే కష్టజీవులైన గ్రామ పంచాయతీ వర్కర్లకు పూట గడవని పరిస్థితిలో ఉన్నారనీ అన్నారు. ప్రభుత్వం డిసెంబర్ నుంచి నేరుగా వర్కర్స్ అకౌం ట్లో జమ చేస్తామని చెప్పినా, మూడు నెలలు గడచిన రాష్ట్రవ్యాప్తంగా ఏ ఒక్కరికీ అకౌంట్లో నెల జీతాలు పడ లేదన్నారు. పెద్ద ఎత్తున ఉద్యమలు చేస్తామన్నారు ఈ కార్యక్ర మంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకు లు, వెంకటయ్య, కృష్ణయ్య, రామ్ చందర్, కోడెప్ప, రాజు, భీశప్ప ఆశప్ప సాయిబాబా, వెంకటప్ప, మొన్నే నాయక్, మనమ్మ, లక్ష్మి, సిద్ధిరాం, హనుమంతు,తదితరులు పాల్గొన్నారు.

# ఏఐతో విద్యార్థుల పఠన సామర్థ్యాలు మెరుగు : మండల విద్యాధికారి నిజాముద్దీన్



**కృష్ణ మేజర్ న్యూస్ :** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (కృత్రిమ మేధ) ఏ.ఐ తో విద్యార్థుల పఠన సామర్థ్యాలు మెరుగుపడతాయన్ని మండల విద్యాధికారి నిజాముద్దీన్ అన్నారు. శనివారం మండలంలోని కున్సి ప్రాథమిక పాఠశాలలో ఏఐ ల్యాబ్ ను మండల విద్యాధికారి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్కార్ బడుల్లో ప్రాథమిక విద్య బలోపేతమే లక్ష్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ను వినియోగిస్తూ విద్యార్థులకు సులభతరంగా విద్య బోధన చేసేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టారని తెలిపారు. ఆనంతరం ఏఐ ద్వారా వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి సరళమైన మార్గంలో విద్యను బోధిస్తుందన్ని పేర్కొన్నారు. ఈ విద్యా బోధనలో సాంకేతిక విప్లవం ఏఐ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఓ వరం అన్నారు. విద్యార్థులు ప్రతిరోజు బడికి హాజరై ఈ కృత్రిమ మేధ సహకారంతో నూతన విద్యా ప్రమాణాలతో సామర్థ్యాలు, నైపుణ్యాలు మెరుగుపరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గణేష్ సింగ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నల్లే శివరాజ్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ వసంతమ్మ, హైస్కూల్ ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు నర్సిములు, చేగుంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగభూషణం, ఉపాధ్యాయ బృందం అనిత, మాధవిలత ,ప్రియాంక ,అశోక్, శరణబసవ, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు డి.రాంచందర్, పిఈటి క్షీరలింగప్ప, సురేష్,గ్రామ పెద్దలు మాజీ ఎంపిటిసి రాంచందర్, పిట్టల సిద్ధప్ప మాస్టర్, విద్యార్థుల తల్లిదండ్రులు దేవప్ప, శివప్ప,బాబు, చందు, శివమ్మ, రాంలింగమ్మ , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 17 న కలెక్టరేట్ ముందు 48 గంటల దీక్ష



**పాలమూరు మేజర్‌న్యూస్:** తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఈనెల 17, 18 తేదీల్లో కలెక్టరేట్ కార్యాలయం ముందు 48 గంటల దీక్ష చేపడుతున్నామని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి అంగన్వాడీ యూనియన్ నాయకురాలు సరోజా, గౌసియా, సత్యమ్మలు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సిఐటియు ఆధ్వర్యంలో శనివారం జిల్లా అడిషనల్ కలెక్టర్ మోహన్ రావుకు కలిసి వినతి పత్రం అందజేశారు. రిటైర్మెంట్ దగ్గరగా ఉన్న అంగన్వాడీలకు ప్రభుత్వ హామీ ప్రకారం టీచర్కు రెండు లక్షలు, హెల్పర్ కు లక్ష రూపాయలు ఇవ్వాలని, గ్రాట్యూటీ, పెన్షన్ సౌకర్యం కల్పించాలని, ప్రతినెల 1వతేదిన జీతాలివ్వాలని, అంగన్వాడీల్లో నూతన విద్యా విధానం అమలు చేయొద్దని దీక్ష చేపడుతున్నట్లు తెలిపారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో సిఐటియు జిల్లా నాయకులు ఖమర్ అలి, సలీం ఉన్నారు.

## కన్నుల పండుగగా వెంకన్న కళ్యాణోత్సవం



**బిజినపల్లి మేజర్ న్యూస్:** శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయ 39వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో బాగంగా వెంకన్న స్వామి కళ్యాణోత్సవాని కన్నుల పండుగగా నిర్వహించారు. మండలంలోని వట్టెంలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం వేద బ్రాహ్మణ ల మంత్రోచ్చరణల మధ్య జిలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ఘట్టాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. దేవస్థాన యగ్నాచార్యులు శ్రీమద్వాదుల శ్రీమన్నారాయణ చార్యులు వ్యాఖ్యానంతో శ్రీవారి కళ్యాణ ఘట్టాన్ని వీక్షించించిన వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వందలాది మంది భక్తులు అనందంతో కళ్ళు చెమర్చారు. శ్రీవారి తరుపున ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త సందడి ప్రతాప్ రెడ్డి, ఉప్పల కృష్ణయ్య దంపతులు, అమ్మవారి పక్షాన దేవస్థాన అభివృద్ధి కమిటి చైర్మన్ అనంత నరసింహా రెడ్డి దంపతులు పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఈసందర్భంగా వికాస తరంగిణి, బల్మూరు కొండల్ బృందం, వట్టెం భజన బృందాల ఆధ్వర్యంలో కళాకారుల కీర్తనలు. గేయాలు ఆహుతులను ఆద్యంతం అలరించాయి. ఈ సందర్భంగా భక్తులకు ఉచిత అన్నదానం చేపట్టారు. కళ్యాణోత్సవంలో సందడి నరేందర్ రెడ్డి, సందడి రాంచంద్రా రెడ్డి, సందడి సురేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గుబ్బ సత్యనారాయణ కొర్త చంద్రారెడ్డి, వడ్ల భాస్కరాచారి, అనంత అశోక్, కృష్ణ, భూపాల్, జక్పాల్ రెడ్డి, సుధాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## భక్తిశ్రద్ధలతో శనీశ్వరాలయంలో ప్రత్యేక పూజలు



**బిజినపల్లి మేజర్ న్యూస్:** శ్రీ జేష్టాదేవి సమేత సార్ధసప్త శనీశ్వర స్వామికి భక్తిశ్రద్ధలతో భక్తులు తిల తైల అభిషేకాలతో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ ప్రధాన పూజారి డాక్టర్ గవ్వమఠం విశ్వనాథశాస్త్రి తెలిపారు. మండల పరిధిలోని నందివడ్డెమాన్ లోని నందీశ్వరాలయం అవరణలోని శనీశ్వర స్వామికి శనివారం భక్తులు నల్లని వస్త్రాలు ధరించి నువ్వుల నూనె, జిల్లేడు పూలు, నల్లని నువ్వులు, నల్లని వస్త్రంతో పూజలు ఘనంగా చేశారు. శనీశ్వర స్వామిని ఏడు వారాల పాటు పూజించిన అనంతరం ఆలయ ఆవరణలోని నందీశ్వరుడికి, పరమశివునికి వివిధ రకాల పండ్ల రసాలు, బిల్వ పత్రాలతో అభిషేకాలు, రుద్రాభిషేకాలు నిర్వహిస్తే స్వామి వారి కృపకు నోచుకుంటారని ప్రధాన అర్చకులు వివరించారు. వివిధ జిల్లాల నుంచి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తాగునీటి వసతి, అల్పహారం ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటి చైర్మన్ గోపాల్రావు తెలిపారు. కార్యక్రమంలో పూజారులు ఉమామహేశ్వర్, శాంతికుమార్, ఆలయ కమిటి సభ్యులు ప్రభాకరాచారి, వీరశేఖర్, రాజేష్, ప్రభాకర్, పుల్లయ్య, గోపాల్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప సేవా సమితి అధ్యక్షునిగా ముత్తు కృష్ణ గురుస్వామి

### - ప్రధాన కార్యదర్శిగా చీర్ల కృష్ణ ఎంపిక



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** అయ్యప్ప స్వామి దేవాలయం వనపర్తి.. అయ్యప్ప స్వామి దివ్య ఆశీస్సులతో నూతన అయ్యప్ప సేవా సమితి ఆలయ కమిటీని. 2025 సంవత్సరానికి గాను ఎన్నుకున్నారు అధ్యక్షులుగా ముత్తు కృష్ణ గురుస్వామి.. ప్రధాన కార్యదర్శిగా చీర్ల కృష్ణ గురుస్వామి.. కోశాధికారిగా దొడ్ల పాపి రెడ్డి గురుస్వామి.. ప్రచార కార్యదర్శిగా అమరవాది నరేందర్ శెట్టి గురుస్వామి ఈకమిటీకి పూర్తిస్థాయిగా సహాయ సహకారాల అందించిన టువంటి కరెంటువెంకటయ్య గురుస్వామి కాగితాల లక్ష్మీనారాయణ గురు స్వామి ప్రత్యేక ధన్యవాదములు ఈ రోజునే పూర్తిస్థాయి కమిటీ కూడా ఏర్పరచుకోవడం జరిగినది.. ఇట్టి సమావేశానికి సీనియర్ గురుస్వాములు, స్థల దాతలు, శాశ్వత సభ్యులు, అన్నా ప్రసాద దాతలు, గురుస్వాములు, భక్తులు, మాలాధారులు, ఆలయ ప్రధాన అర్చకులు బిరమేష్ శర్మ స్వామి పాల్గొని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు

## మీ లక్ష్యం ఎంత గొప్పదో, దాని కోసం ఎంత కృషి చేస్తున్నారో అదే నిజమైన విజయాన్ని నిర్దేశిస్తుంది

### - జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్





**గద్వాల మేజర్ న్యూస్:** శనివారం ఎర్రవల్లిలోని సరస్వతి ఇంటర్నేషనల్ పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సరస్వతి ఇంటర్నేషనల్ పాఠశాల గ్రామీణ ప్రాంతంలోని సిబిఎస్ఇ పాఠశాలగా అభివృద్ధి చెందినట్లు తెలిపారు. 2009 నుంచి ప్రతి సంవత్సరం 100% ఫలితాలను సాధిస్తున్న ఈ పాఠశాల, ఈ ఏడాది కూడా అదే విజయాన్ని కొనసాగించాలని ఆకాంక్షించారు. కలెక్టర్ తమ విద్యాభ్యాసం, యుపిఎస్సి సాధన అనుభవాలను విద్యార్థులతో పంచుకుంటూ, “కలలు కనే ప్రతి ఒక్కరూ వాటిని నిజం చేసుకునే ధైర్యం, పట్టుదల కలిగి ఉండాలన్నారు. మీరు ఎక్కడి నుండి వచ్చారో కాదు, మీ లక్ష్యం ఎంత గొప్పదో, దాని కోసం ఎంత కృషి చేస్తున్నారో అదే నిజమైన విజయాన్ని నిర్దేశిస్తుందని అన్నారు. విద్యార్థులు చదువులో మాత్రమే కాకుండా, క్రీడలు, శారీరక విద్య, మౌలిక నైపుణ్యాల్లో కూడా అభివృద్ధి సాధించాలని సూచించారు. ఇప్పటి తరం విద్యార్థులు ఫలితాల్లో తక్కువ మార్కులు వచ్చాయని,10వ తరగతి, 12వ తరగతిలో విఫలమయ్యారని నిరాశకు లోనవ్వడం, మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, ఓటమిని స్వీకరించి, దాన్ని సవాల్‌గా తీసుకొని కృషి చేస్తే విజయాన్ని సాధించవచ్చని అన్నారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో ప్రతి ఒక్కరూ కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉండాలని, ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి తాజా సాంకేతికతలను నేర్చుకోవడం ద్వారా విద్యలో మరింత ఉత్తమంగా రాణించవచ్చని సూచించారు. తల్లిదండ్రులు పిల్లల ప్రతిభను గుర్తించి,వారి అభివృద్ధికి అండగా నిలవాలని కలెక్టర్ సూచించారు. సరైన ప్రోత్సాహం అందించడంతో విద్యార్థులు సమగ్రంగా ఎదిగి విజయాన్ని సాధించగలరని తెలిపారు. అనంతరం గత ఏడాది సి వి ఎస్ ఈ 10వ తరగతి టాపర్ తల్లిదండ్రులకు కలెక్టర్ మిమెంటో అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలతో అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నరేష్, పాఠశాల చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, డైరెక్టర్ శ్రీనివాస్,పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను ప్రారంభించి కూలీలకు పనులు కల్పించాలని

### - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాల నరసింహ డిమాండ్

**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** జిల్లా వ్యాప్తంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను అన్ని గ్రామాలలో ప్రారంభించి వ్యవసాయ కూలీలకు, గ్రామీణ పేదలకు పనులు కల్పించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాల నరసింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలో ని కామ్రేడ్ లక్ష్మ ణాచారి భవన్ లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం రవీందర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎం బాల నరసింహ పాల్గొని మాట్లాడారు. ఉపాధి హామీ కార్మికు లకు వేలాదిమంది రోజు పనులు కల్పించాలని అధికారులకు మొరపెట్టుకుంటే కేవలం కొంతమందికే ఉపాధి హామీలో పనులు కల్పిస్తే మిగతావారు ఏమి పనులు చేసి తమ కుటుంబాలను పోషించుకుంటారని ప్రశ్నించారు. ఇప్పటికే గ్రామాలలో వ్యవసాయ పనులు,ఇతర పనులు ముగిశాయని చేయడానికి పనులు లేక తమ కుటుంబాలను పోషించుకునే మార్గం లేక అర్ధాకలితో అనేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కూడా తెలంగాణ రాష్ట్రంలోని జాతీయ గ్రామీణ ఉపాధి కూలీలపైన కక్ష సాధింపు ధోరణితో వ్యవహరిస్తున్నదని, బిజెపి పాలనలో ఉపాధి పథకాన్ని మోడీ సర్కార్ నిర్వీర్యం చేస్తుందని ఆయన ధ్వజం ఎత్తారు .ఈ పనులే చేయాలని కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ఆంక్షలు పెట్టడం కూడా కరెక్ట్ కాదని అన్నారు. కూలీలు ఎక్కువ మొత్తంలో పాల్గొని పనులు చేయడానికి వివిధ పనులకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం దరఖాస్తు చేసుకున్న వారందరికీ పని చూపించాలని, జాబ్ కార్డు ఇవ్వాలని కోరారు. రానున్న వేసవిలో పని ప్రదేశాల్లో కూలీలకు టెంటు, మంచినీరు సౌకర్యం, మెడికల్ కిట్టు ఏర్పాటు చేయాలని, సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించాలని, రోజు కూలీ 800 రూపాయలు ఇవ్వాలని బాల్ నరసింహ డిమాండ్ చేసినారు. ప్రతి బడ్జెట్లో బిజెపి ఉపాధి హామీ పథకానికి నిధులను తగ్గిస్తుందని కోత విధిస్తుందని ఈ ఏడాది బడ్జెట్లో కేవలం 25 వేల కోట్లు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకుందని దీనిబట్టి కూలీల పట్ల బీజేపీ వైఖరిందో గ్రామీణ పేదల పట్ల దాని వైకరింటో వ్యవసాయ కార్మికులకు 50 ఏళ్లు నిన్న వారికి పింఛన్ నెలకు 3000 5000 ఇవ్వాలని, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, ఇది జాగలు ఇవ్వాలని, కొత్త పింఛన్లు రేషన్ కార్డులు, ఇతర సంక్షేమ పథకాలను వారికి వర్తింపజేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఇంకా ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కోళ్ల యేసయ్య, జిల్లా ఉపాధ్యక్షులు ఈర్ల చంద్రమౌళి, వెంకటస్వామి, డిహెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు కొమ్ము భరత్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్, వ్యాకాస జిల్లా నాయకులు శ్రీను, సాయిబాబా, విష్ణు, కృష్ణ, రాధాకృష్ణ, విజయ్, కరీం తదితరులు పాల్గొన్నారు.

## అఖిలభారత యాదవ మహాసభ పట్టణ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** అఖిలభారత యాదవ మహాసభ నారాయణపేట పట్టణం యొక్క కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగా గుడిసెల చిన్నయ్య యాదవ్ ప్రధాన కార్యదర్శిగా కొండ చెన్న కేశవులు యాదవ్ ఉపాధ్యక్షులుగా టి మల్లప్ప యాదవ్, బి నర్సింలు యాదవ్, సాయిబన్న యాదవ్, కృష్ణ యాదవ్ కోశాధికారిగా వెంకటప్ప యాదవ్( అభినందన్ గార్డెన్స్) కార్యదర్శులుగా శేఖర్ యాదవ్, ఎర్రగొల్ల అంజి యాదవ్, రాట్నం శ్రీనివాస్ యాదవ్, శ్రీ హరి యాదవ్. మీడియా ఇన్చార్జ్ గా గుని అశోక్ యాదవ్ సహాయ కార్యదర్శులుగా మారెప్ప యాదవ్, టి తిప్పన్న యాదవ్, అంజప్ప యాదవ్, గుని రాములు యాదవ్ మరియు ఇతర కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నారాయణపేట జిల్లా అధ్యక్షులు జి బాలప్ప యాదవ్ ప్రధాన కార్యదర్శి చెన్నప్ప యాదవ్ కోశాధికారి గోపాల్ యాదవ్ ఉపాధ్యక్షులు శశికాంత్ యాదవ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రఘువీర్ యాదవ్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఉషన్న యాదవ్ రాష్ట్ర యువత ఉపాధ్యక్షులు తిరుపతి యాదవ్ యాదవ విద్యావంతుల వేదిక కార్యనిర్వాహక అధ్యక్షుడు నాగులు యాదవ్ యాదవ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేష్ మండల అధ్యక్షుడు చందు యాదవ్ కుల కుటుంబ సభ్యులు పెద్దలు అందరూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రఘువీర్ యాదవ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మాట్లాడుతూ పట్టణంలోని యాదవుల అభివృద్ధికి నూతన కమిటీ కృషిచేసి బీద మధ్యతరగతి గొల్లల కుటుంబాలకు ప్రభుత్వ పథకాలు అందించే విధంగా కృషి చేయాలని కోరారు.

## బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి పై సస్పెన్షన్ ఎత్తివేయాలి

### - కాంగ్రెస్ ప్రభుత్వం దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బిఆర్ఎస్ శ్రేణులు



**మక్తల్ మేజర్ న్యూస్** సూర్యాపేట బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డిని బడ్జెట్ సమావేశాల వరకు సస్పెన్షన్ విధించడానికి నిరసిస్తూ శనివారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము అసెంబ్లీ ఎన్నికల ముందు తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అసెంబ్లీలో నిలదీస్తుంటే దానికి సమాధానం చెప్పలేక బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను సస్పెండ్ చేయడం జరుగుతుందని. జగదీశ్వర్ రెడ్డి పైన విధించిన సస్పెన్షన్ ను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు శాసనసభ సమావేశాలను పక్కదారి పట్టించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి చర్యలకు పాల్ప పడుతుందని అన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని లేని పక్షంలో ప్రభుత్వం దిగివచ్చేంత వరకు మా పోరాటం ఆగదని ఆయన స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు విష్ణువర్ధన్ రెడ్డి, మొగులప్ప, రాములు, యువజన అధ్యక్షుడు గవినోళ్ళ నర్సింహారెడ్డి, మాజీ ఎంపిటిసి పారేవుల అసిరెడ్డి, మాజీ సర్పంచ్ హనుమంతు, ఉపసర్పంచ్ సుదర్శన్ గౌడ్, దాదనపల్లిజయరాంరెడ్డి, రామకృష్ణారెడ్డి, రఘు, సాగర్,జుట్లశంకర్, బండారి ఆనంద్, చిట్యాల ఉమాశంకర్ గౌడ్, మహిమదు మనన్, సాదిక్, అస్గర్ అలీ, సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, తిరుమలేష్ గౌడ్, గుర్లపల్లి అశోక్, కర్రెమ్ అంజి, శ్రావణ్ కుమార్, సత్యనారాయణ గౌడ్, అనుగొండ అనిల్, గుడిగండ్ల అనిల్ కుమార్, శ్రీనివాస్ మామిళ్ల అంబ్రెష్ ,మిల్లర్ సూరి తదితరులు పాల్గొన్నారు

## నీళ్లు లేక ఎండిపోతున్న వరి పొలాలకు ప్రభుత్వ నష్టపరిహారం చెల్లించాలి



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పెద్దగూడెం తాండలో బోర్లు ఇంకిపోవడం వలన నీళ్ళు లేక వరి పొలాలు మొత్తం దాదాపుగా 50 ఎకరాలు ఎండిపోవడం జరిగిందని వ్యవసాయ అధికారులు పరిశీలించి అంచనా వేసి ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించ గలరని రైతులను ఆదుకోవాలని పెద్దగూడెం తాండ రైతులు కోరారు. దాదాపుగా 50 ఎకరాల వరి చేను ఎండిపోవడం జరుగుతుంది వెంటనే ప్రభుత్వం స్పందించి రైతులను ఆదుకోవాలని రైతులు ఎన్ నారాయణ నాయక్ గ్రూప్ల నాయక్ జన్య నాయక్ దూదియా నాయక్ రాజు నాయక్ టీక్యా నాయక్ మోతియా నాయక్ లాలూ నాయక్ మోతి సక్రి శంకర్ నాయక్ లక్ష్మణ్ నాయక్ ధర్మానాయక్ జీవుల నాయక్ లక్ష్మణ్ తుల్జా నాయక్ భీముడు నాయక్ తదితరులు కోరారు.

## మార్చి 17న సిర్సనగండ్ల దేవాలయంలో బ్రహ్మోత్సవాలకు వేలం పాట

### - ఆలయ చైర్మన్ డేరం రామశర్మ

**చారకొండ, మేజర్‌న్యూస్:** సిర్సనగండ్ల గ్రామపంచాయతీ లోని అయోధ్యనగర్ (గుట్ట)లో అపర భద్రాద్రిగా కొలువు దీరిన శ్రీ సీతారామచంద్రస్వామి దేవసానంలో 2025 ఏప్రిల్‌లో జరిగే శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల సందర్భంగా కొబ్బరికాయాలు, కొబ్బరి ముక్కలు, తలనీలాలలు, లడ్డు, పులిహోర ప్రసాదములకు మార్చి 17న స్వామి వారి కల్యాణ మండపంలో మధ్యాహ్నం 2 గంటలకు దేవాదాయ, ధర్మదాయశాఖ అధికారుల సమక్షంలో బహిరంగ వేలం పాట నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ డేరం రామ శర్మ. ఈవో స్వర్గం ఆంజనేయులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వేలం పాటలో పాల్గొనేవారు కొబ్బరికాయాలకు రూ.5 లక్షలు, తల నీలాలకు రూ. లక్ష, కొబ్బరి ముక్కలకు రూ.50వేలు, లడ్డు, పులిహోర ప్రసాదములకు రూ. లక్ష చొప్పున డిపాజిట్ చెల్లించిన తరువాతనే వేలం పాటలో పాల్గొనాలని పేర్కొన్నారు. వేలం పాటలో పాల్గొనే వారు తమ చిరునామ, ఆధార్ కార్డు తెచ్చుకోవాలని అన్నారు. వేలం పాట పూర్తి కాగానే 75 శాతం డబ్బులు చెల్లించాలని మిగత డబ్బులు రెండు రోజుల్లో చెల్లించాలని అన్నారు. అసక్తిగలవారు వేలం పాటలో పాల్గొనాలని వారు తెలిపారు.

## మెనూ ప్రకారం నాణ్యతతో కూడిన భోజనాన్ని అందించాలి : ఎంఈఓ రవీంద్రబాబు



**ధరూర్ మేజర్ న్యూస్** మండల పరిధిలోని గూడెం దొడ్డి గ్రామంలో ఉన్న తెలంగాణ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల అలంపూర్ ను సందర్శించిన ఎంఈఓ రవీంద్రబాబు విద్యార్థులకు నాణ్యత తో కూడిన భోజనాన్ని వడ్డించాలని వంట వారికి తెలియజేయడం జరిగింది.పాఠశాలలో ఉన్న కిచెన్ రూమ్ పరిశీలించి పరిశుభ్రంగా ఉంచాలని తెలియజే శారు. మధ్యాహ్నం చేసే వంటలను పరిశీలిం చడం జరిగింది, మధ్యాహ్నం విద్యార్థులకు చేసిన లంచ్ ను మెనూ ప్రకారం చేశారా లేదా చూసి విద్యార్థులతో కలిసి భోజనం చేయడం జరిగింది. స్టోర్ రూమ్ లో ఉన్న సరుకులను కూడా పరిశీలించడం జరిగింది. పదవ తరగతి విద్యార్థుల ప్రీఫైనల్ పరీక్షలు కూడా పరిశీలించడం జరిగింది. స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించి రిజిస్టర్ను అప్డేట్ చేయాలని సూచించడం జరిగింది. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అయిన ఝాన్సీరాణి మేడం పాల్గొన్నారు.

## ప్రజల దృష్టిని మరల్చెందుకే ప్రాంతీయ విద్వేషాలు

### - బిజెపి జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా అన్ని రంగాల్లో విఫలమై ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు కాంగ్రెస్ పార్టీ,రాష్ట్ర ప్రభుత్వం ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టే చర్యలకు ఉపక్రమించిందనీ నారాయణపేట జిల్లా బిజెపి లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.దక్షణాది రాష్ట్రాల్లో బిజెపి బలపడుతుందడంతో డి ఎం కే ముసుగులో కాంగ్రెస్ ,బి ఆర్ ఎస్ కుట్రకు పాల్పడుతున్నాయని విమర్శించారు.టి.20 మ్యాచ్ ఆడతామని ప్రకటించిన ముఖ్యమంత్రి ఇటీవల ఎమ్మెల్సీ ఎన్నికల్లో డకౌట్ అయి బిజెపి కప్ గెలువడంతో కాంగ్రెస్ పార్టీ,సి ఎం.రేవంత్ రెడ్డి ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టెందుకు కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.ప్రజలు ముఖ్యంగా తెలంగాణ ప్రజలు జాగృతులయ్యారని ఆటలు సాగవని హెచ్చరించారు.

# ఎండిపోతున్న పంటలు.. ఆవేదన చెందుతున్న రైతులు



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ మండల పరిధిలోని మంత్రోనిపల్లి గ్రామంలో చేసిన వరి పంటలకు సకాలంలో సాగునీరు అందక ఎండిపోయే పరిస్థితి ఏర్పడింది భూగర్భజలాలు వేగంగా ఐించడంతో యాసంగి పంటలకు: పెను ముప్పు గా మారుతోంది. రాష్ట్రంలో భూగర్భజలాలు వేగంగా తగ్గిపోవడంతో ఈ వేసవిలో పలు ప్రాంతాలు కరువును ఎదుర్కొంటున్నాయి. ప్రస్తుతం వివిధ పంటలు కీలక దశలో ఉండగా, భూగర్భ జాలల ప్రభావం తీవ్రంగా చూపుతోంది. ప్రధానంగా బావులు, బోర్లు ఎండిపోవడం, చెరువులు ఖాళీగా ఉండటంతో భూగర్భజలాలు పరిస్థితి మరింత దారుణంగా మారుతోంది. ప్రస్తుత యాసంగి సీజనులో మరో నెలలో వంట కోతకు రానున్న నేపథ్యంలో అనిశ్చితి నీడ కమ్మేస్తోంది. మార్చి చివరిలో వచ్చే కీలకమైన నీరు త్రాగే కాలం వరి, వేరుశనగ. మరియు కూరగాయల వంటలకు చాలా అవసరం. ఈ తీవ్రమైన నీటి కొరత ఏర్పడింది. వరి పంటలను చివరకు పశువులకు మేతగా వదిలిపెట్టడం జరిగింది. ధన్వాడ మండల పరిధిలోని మంత్రోనిపల్లి గ్రామానికి చెందిన 'రైతులు అందరూ కలిసి 150 ఎకరాలు వేశారు అందులో దాదాపు 50 ఎకరాలు ఎండిపోయింది సకాలంలో భూగర్భ జలాలు తగ్గిపోవడంసాగుచేసిన వరి పంట ఇంకొక 20 రోజుల్లో వరి వంట చేతుకొచ్చేది ఒక ఎకరానికి ఖర్చు రూ.30000 ఖర్చు అయినది. , కావున వరి పంట మొత్తం ప్రస్తుతం సాగునీరు లేక ఎండిపోయింది అని రైతులు ఆవేదన చెందుతున్నారు మాకు మా పంటను చూసి ధన్వాడ మండల వ్యవసాయ శాఖ అధికారులు, నారాయణపేట జిల్లా కలెక్టర్ పంట లను పరిశీలించి నష్టపరిహారం మంజూరు చేయాలని, అదుకోవాలని కలెక్టర్ ను కోరారు.



●నా పేరు మేకల నరసింహులు నేను బీఈడీ కంప్లీట్ చేశాను ఏ ఉద్యోగం లేక వ్యవసాయం చేస్తున్నాను నేను నాలుగు ఎకరాలు వరి పంట వేశాను నాకు ఆరు బోర్లు ఉన్నాయి ప్రతి సంవత్సరం ఇలా ఎప్పుడు కాలేదు ఆ నమ్మకంతోనే ఈసారి కూడా వేశాను ఇంకా పదిహేను రోజులు అయితే పంట కోతకొచ్చే దశలో ఉంది సడన్గా బోర్లు బంద్ అయిపోయాయి చేతికొచ్చిన పంట నేలపాలవుతుందని మళ్లీ మూడు బోర్లు వేశాను అందులో రెండు బోర్లు ఫెయిల్ అయ్యాయి. ఒక బోరు నీళ్లు వచ్చాయి దానికోసం ఒక మోటార్ కొత్తది తెచ్చాను నాలుగు రోజులు నడిచింది ఐదవ రోజు అది కూడా బంద్ అయిపోయింది నాకు రైతుబంధు కూడా రాలేదు ఇప్పుడు ప్రభుత్వమే ఆదుకోవాలని కోరుకుంటున్నాను

## మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రజలు సహకరించాలి : కోస్గి మున్సిపల్ కమిషనర్ నాగరాజు



**కోస్గి మేజర్ న్యూస్:** పట్టణ మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధికి పురపాలక ప్రజలు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ నాగరాజు కోరారు.శనివారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో కోస్గి మున్సిపల్ కు సుమారు నాలుగు వందల కోట్ల రూపాయలు అభివృద్ధి పనుల కోసం మంజూరు అయినట్లు ఆయన తెలిపారు. కోస్గి మున్సిపల్ కు మొదటి విడతగా 350 కోట్లు రావడం జరిగిందని,ఇందులో 305 కోట్ల రూపాయల పనులకు టెండర్లు పూర్తయినట్లు ఆయన తెలిపారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని ఈఎంసి ఆధ్వర్యంలో అమృత్ పథకం కింద 22 కోట్ల రూపాయలు మంజూరు కావడం జరిగిందని,అందులో భాగంగా పైప్ లైన్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రజలు వేసవిలో తాగునీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు.పట్టణ శివార్లలో ఉన్న చెరువుల అభివృద్ధి,పట్టణ సుందరికరణ,పార్కుల అభివృద్ధి,ప్రధాన రహదారుల్లో తోరణాల ఏర్పాటు వంటి పనులు చేపట్టడం కోసం ప్రణాళికలు సిద్ధం చేసినట్లు ఆయన తెలిపారు.రోడ్లకు ఇరువైపుల చెట్లు నాటడం జరుగుతున్నదని అన్నారు.మునుపెన్నడూ లేని విదంగా కోస్గి పట్టణ సమగ్ర అభివృద్ధి జరుగుతుందని,అందుకు ప్రజల నుండి సంపూర్ణ సహకారం ఉంటేనే పూర్తి స్థాయి అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు.నిరంతరం ప్రజా సమస్యలపై ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈసందర్భంగా నీటిపారుదల శాఖ అధికారి జ్ఞానేశ్వర్,బలరాం తదితరులున్నారు.

## విజయవంతమైన ఉచిత వైద్య శిబిరం, రక్తదాన శిబిరం.



**మాగనూరు మేజర్ న్యూస్ :** మండలం లోని నేరడగం గ్రామంలోని శ్రీ పశ్చి మాద్రి విరక్త మఠంలో మూడవ శ్రీ సిద్ధలింగస్వామి 60వ పుణ్యతితి ,జాతర మహోత్సవ సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం, రక్తదాన శిబిరం విజయవంతమైనది. ఈ సందర్భంగా మలక్ పేట యశోద ఆసుపత్రి సిబ్బంది, మరియు రెడ్ క్రాస్ సొసైటీ సిబ్బంది ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్యం, రక్తదాన శిబిరం ని పీఠాధిపతి శ్రీ పంచమసిద్ధి లింగ మహాస్వామి , నారాయణపేట జిల్లా డిఎం అండ్ హెచ్ ఓ సౌభాగ్యలక్ష్మి శిబిరాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా శ్రీ పంచమసిద్ధ లింగ మహాస్వామీజీ మాట్లాడుతూ. ప్రతి సంవత్సరం హెూలీ పండుగ అయిన తర్వాత మూడవ సిద్ద లింగయ్య స్వామి జాతర మహోత్సవాలు నిర్వహిస్తామని. జాతర సందర్భంగా ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరం ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లాలోని వివిధ ప్రాంతాల ప్రజలు ఆరోగ్య పరీక్షలు చేసుకున్నారు. అదేవిధంగా రక్తదాన శిబిరం కూడా విజయవంతం గా నిర్వహించడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతంలోని నిరుపేద కుటుంబాల ప్రజల కోసం వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందని. అదేవిధంగా రక్తదానం ప్రాణదానం కోసం రక్తదాన శిబిరం కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మలక్ పేట యశోద ఆసుపత్రి సిబ్బంది ఉచిత వైద్య ప్రజలకు అందించడం చాలా సంతోషమన్నారు. ఉచిత వైద్య శిబిరంలో గైనకాలజిస్ట్ మరియు కార్యలజిస్ట్, క్యాన్సర్, ఆర్థోపెటిక్, బీపీ షుగర్, స్త్రీలకు ప్రత్యేక వైద్యం, కంటి పరీక్షలు, మరియు మక్తల్ ప్రైవేట్ ఆసుపత్రి సిబ్బంది ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు, ఉచిత మెడిసిన్స్ ఇవ్వడం, జరిగినది అన్నారు. యశోద ఆసుపత్రి సిబ్బంది క్యాన్సర్ కి సంబంధించిన డాక్టర్ శివ లీల, డాక్టర్ దీక్ష, ఆర్థోపెడిక్ డాక్టర్ శివ, డాక్టర్ లోకేశ్వరి, నవీన్, సింధు ,నికిత ,శ్రీకాంత్ ,శుభం , ఉమాదేవి, పారామెడికల్ స్టాప్ మరియు మక్తల్ ప్రైవేట్ ఆస్పత్రిల డాక్టర్లు బాల్ నరసయ్య డాక్టర్ రాము డాక్టర్ శ్రీరాములు డాక్టర్ విజయకుమార్ అనిల్ కుమార్ శ్రీధర్ రెడ్డి ఆనంద్ రెడ్డి అశోక్ ప్రహల్లాద ప్రాణేష్ అనిల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## రాజాధికారం వైపు వెళ్తేనే బహుజనులకు భవిష్యత్తు

### - యువజన కాంగ్రెస్ గద్వాల నియోజకవర్గ జనరల్ సెక్రటరీ ధరూర్ రవి



**గద్వాల మేజర్ న్యూస్:** దేశ రాజకీయాల్లో కాన్షీరామ్ ప్రవేశం గొప్ప సంచలనమని,అంబేద్కర్ కలలు నిజం చేయడానికి ముందుకురికిన రాజనీతిజ్ఞుడు కన్షీరామ్ అని యువజన కాంగ్రెస్ నాయకుడు ధరూర్ రవి అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బహుజన రాజ్య సమితి,ప్రజా సంఘాల అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కన్షీరామ్ జయంతి వేడుకలలో యువజన కాంగ్రెస్ గద్వాల నియోజకవర్గ జనరల్ సెక్రటరీ ధరూర్ రవి సీనియర్ బహుజన ఉద్యమకారులు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నాగర్ దొడ్డి వెంకట్రాములు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్ బాబు,ప్రజాఫ్రంట్ నాయకులు ప్రభాకర్,అతికూర్ రహిమన్ లతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ దేశాన్ని పాలించడమే లక్ష్యంగా రాజ్యాధికారం వైపు వెళ్తేనే బహుజనులకు భవిష్యత్ ఉంటుందని స్పష్టం చేసిన కాన్షీరామ్ ఆయన మరణించిన ఆయన ఆశయం మరణించలేదన్నారు.సమాజంలో 85 శాతంగా ఉన్న బిసి, ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ ప్రజలకు రాజ్యాధికారం దక్కాలనే సిద్ధాంత భూమికలో ఉత్తరప్రదేశ్లో రాజకీయ ప్రకంపనలు సృష్టించిన గొప్ప వ్యూహకర్త కాన్సీరామ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలోబహుజన రాజ్యసమితి నాయకులు వాల్మీకి, వినోద్,కొల్ల ఉస్సేన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నాగర్ దొడ్డి వెంకట్రాములు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్ బాబు,ప్రజాఫ్రంట్ నాయకులు ప్రభాకర్,అతికూర్ రహిమన్, బహుజన రాజ్యసమితి నాయకులు వాల్మీకి, వినోద్,కొల్ల ఉస్సేన్,టిఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు ఉప్పేర్ సుభాన్,అంగడి బసవరాజు, టిఆర్ఎస్వీ జిల్లా నాయకులు కురువ పల్లయ్య,టవర్ మక్బూల్, కృష్ణ,నాగన్న,దామోదర్, రహిమతుల, దానయ్యబహుజన రాజ్య సమితి నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, అఖిలపక్ష నాయకులు తదితరులు ఉన్నారు.

## పేద విద్యార్థులకు ఏఐ బోధన ఓ వరం - పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఢీ. శేఖర్



**కృష్ణ మేజర్ న్యూస్** ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) బోధన ఓ వరం అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఢీ. శేఖర్ అన్నారు. శనివారం మండల పరిధిలోని ముడుమాల్ ప్రాథమిక పాఠశాల లో పేరెంట్స్, టీచర్స్ సమావేశం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఢీ.శేఖర్,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ జయమ్మ, ఉపాధ్యాయ బృందం భారతి, రవి కుమార్, జ్యోతి, పద్మమ్మ, వాలంటీర్ నిజగుణ శివయోగి, సర్వీస్ పర్సన్స్ సోఫీ, శివమ్మ ,బీటియం ఫౌండేషన్ అధినేత బి. తిమ్మయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు ఆశమ్మ, తాయమ్మ, మహాదేవ్, మల్లేష్, మైహిబుబ్, వెంకటప్ప, అంజప్ప, శ్రీను,మైనుద్దిన్, బాలప్ప, తిమ్మప్ప, నర్సప్ప, లక్ష్మన్, పద్మమ్మ, నర్సమ్మ, సురేఖ పాల్గొన్నారు.

## ఘనంగా కాన్సీరామ్ 91వ జయంతి వేడుకలు



**ధన్వాడ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో బీఎస్పీ ధన్వాడ మండల అధ్యక్షుడు కావలి రవికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి బహుజన్ సమాజ్ పార్టీ నారాయణపేట జిల్లా ఇంచార్జీ ఎలిగండ్ల వెంకటేష్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని, మాట్లాడుతూ రాజ్యాధికారమే అంతిమ లక్ష్యమని, బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు దివంగత కాన్షిరాం 91వ జయంతి వేడుకలో భాగముగా కాన్షిరాం చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. మండల్ కమిషన్ కొరకు నాటి ప్రధానిపై అల్టిమేట్ జారీ చేసి.. బీసీలకు రిజర్వేషన్ సాధించిన ఘనత కేవలం కాన్సీరామ్ కే దక్కుతుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. దేశంలో ఎక్కువ జనాభా ఉన్న బిసిలకు ఒక రాజకీయ పార్టీ ఉండాలని బహుజన్ సమాజ్ పార్టీ పెట్టారానీ అన్నారు. ఆయన ఆశాయాలను ఓటు హక్కుతో సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ధన్వాడ మండల అధ్యక్షులు కావలి రవి. బి .ఎస్.పి నాయకులు భాష . ఇతరులు పాల్గొన్నారు.

## స్నేహితుడికి కుటుంబానికి ఆర్థిక సాయం



**తెలకపల్లి మేజర్‌న్యూస్:** ఇటీవల రోడ్డు యాక్సిడెంట్ లో మృతిచెందిన కుటుంబానికి తోటి స్నేహితులు పూర్వ తెలకపల్లి మండల కేంద్రంలోనీ బీసీ హాస్టల్ పూర్వ విద్యార్థులు అందరు కలిసి మరణించిన స్నేహితుడి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా వివరాలు లోకి వెళితే తెలకపల్లి మండలం పరిధిలోని అనంతసాగర్ గ్రామానికి చెందిన అతినారపు శ్రీనివాసులు సాగర్ అకాల మరణం యాక్సిడెంట్ చనిపోవడంతో వారి కుటుంబానికి శనివారం పూర్వ విద్యార్థుల సమక్షంలో వారి కుటుంబ సమక్షంలో అక్షరాల 40.000 /- వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేయడం జరిగింది దీనికి సంబంధించిన ఆర్థిక సాయం అందించినటువంటి ప్రతి మిత్రునికి పేరుపేరునా హృదయపూర్వక శిరస్సు వంచి నమస్కారాలు తెలియజేస్తాము ఆపదలో ఉంటే మేము ఉన్నామని ఆదుకున్నటువంటి ఈ సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేయడం జరిగినది.

## చత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటు చేయాలని వినతి



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలో ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని చత్రపతి శివాజీ జయంతి విగ్రహ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం అమరచింతకు విచ్చేసిన డీకే అరుణకు వినతిపత్రాన్ని సమర్పించారు. ధర్మ పరిరక్షణ, స్వరాజ్య భావన, త్యాగ గుణం, దేశభక్తి యువతలో స్ఫూర్తి నింపుటకు చత్రపతి శివాజీ విగ్రహ ప్రతిష్టాపన కోసం కృషి చేయాలని కమిటీ నిర్వాహకులు వినోద్ కుమార్, మాల రామ్మూర్తి, కుమ్మరి శ్రీనివాసులు, పురుషోత్తం గౌడ్, కటికే రఘురాం, హరి, వంశి, రవి లు ఎంపీ డీకే అరుణకు వినతిపత్రం సమర్పించిన వారిలో ఉన్నారు.

## సామాజిక విప్లవ కారుడు సీఎం రేవంత్ రెడ్డి -తెలంగాణ మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్ల కొత్వాల్



**పాలమూరు మేజర్ న్యూస్ :** తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేర్చడంలో భాగంగా బడుగు బలహీన వర్గాల ఆర్థిక అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక సామాజిక విప్లవకారుడులా ముందుకు వెళు తున్నారని తెలంగాణ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్ల కొత్వాల్ అన్నారు. శనివారం డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా రాష్ట్రంలోని ఐదు లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నిరుద్యోగులకు రూ.6 వేల కోట్లు కేటాయించడం అభినందనీయమన్నారు. ఐదు లక్షల ముందు లబ్ధిదారులు సబ్సిడీ రుణాల ద్వారా ప్రయోజనం పొందనున్నారని తెలిపారు. ఈనెల 15 నుంచి ఏప్రిల్ 5 వరకు దరఖాస్తు స్వీకరిస్తున్నామని, రంగన్న ఆవిర్భావం సందర్భంగా జూన్ 2న లబ్ధిదారులకు ఋణ మంజూరు పత్రాల పంపిణీ చేసున్నామన్నారు.గత భారత ప్రభుత్వం యువత అభివృద్ధిని పట్టించుకోలేదన్నారు.ఒక్కో లబ్ధిదారునికి రూ.3 లక్షల వరకు ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. దాదాపు 800 కోట్ల రూపాయలను మైనార్టీ కార్పొరేషన్ కు కేటాయించినందుకు గర్వంగా ఉందన్నారు.కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు పిసిసి వినోద్ కుమార్, ఎన్.పి వెంకటేష్ , మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్, రాములు యాదవ్, నాగరాజు పాల్గొన్నారు.

## కాకర్లకు అయ్యప్ప భక్తులచే ఘనసన్మానం



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లాలో గత 25 సంవత్సరాలుగా అయ్యప్ప భక్తిలో సాటిలేని వ్యక్తి గా సమాజానికి నిస్వార్థ సేవాలు అందిస్తున్న చిన్న పెద్ద అనే బేధం లేకుండా అందరి ఆధార అభిమానం పొందుతూ తన సంపదలో కొంత డబ్బును అయ్యప్ప భక్తులతోపాటు సమాజ సేవకు అందించి పేదల ను ఆదుకోవడం కాకర్ల భీమయ్య సేవాలు అభినంద నీయమని అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జాతీయ అధ్యక్షులు రాజ్ దేశ్ పాండే అన్నారు శనివారం నాగర్ కర్నూల్ జిల్లా నాగనూర్ అయ్యప్ప దేవాలయం లో అయ్యప్ప భక్తులచే రాజ్ దేశ్ పాండే ఆధ్వర్యంలో నిర్వహించిన 48వ నీగానమె-నాప్రాణం మహా పడిపూజ 3గంటలపాటు శరణ ఘోషలతో భజన సంకిర్తనలతో అశేష భక్త జనసందో హం మధ్యన వైభవంగా నిర్వహించారు నారాయణ పేట జిల్లాలో అయ్యప్ప మాల దారణ చేసి సమాజ సేవతో పాటు అయ్యప్ప భక్తులకు నిస్వార్థ సేవలను అభినందిస్తున్న కాకర్ల భీమాయ్యను మక్తల్ అశోక్ గౌడ్ ల పూల మాల షాలువ జ్ఞాపిక తో ఘనంగా సత్కరించి వేదంపండి తుల ఆశీర్వచనాలు అందించారు ఈకార్యక్రమంలో సినీయార్ స్వాములు నరేందర్ శర్మ పుట్ట నరేందర్ రెడ్డి వాసు సీమ నరేందర్ చంద్ర రెడ్డి రాజు శివరాం నరేందర్ తదితరులు పాల్గొన్నారు

## చెప్పులు కుట్టి జీవించే వారిపై మున్సిపల్ అధికారుల ప్రతాపం ఆపాలి సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్



**వనపర్తి టౌన్ మేజర్‌న్యూస్:** వనపర్తి పట్టణం షాపింగ్ కాంప్లెక్స్ ఎదుట షెడ్లు నిర్మించుకొని చెప్పులు కుట్టి జీవించే చర్మకారులపై మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ సిబ్బంది ప్రతాపం చూపించడం ఆపాలని సిపిఐ పట్టణ కార్యదర్శి జె రమేష్, జిల్లా నేత గోపాలకృష్ణ డిమాండ్ చేశారు. శనివారం మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ వద్ద, మున్సిపల్ సిబ్బంది కూల్చివేసిన చర్మకారుల షెడ్డును, తొలగించిన బండలను పరిశీలించారు. అనంతరం అంబేద్కర్ చౌక్ లో డ్రైనేజీలను ఆక్రమించి కొందరు నిర్మించిన మెట్లను, బ్లాక్ అయిన డ్రైనేజీ ని పరిశీలించి మాట్లాడారు. మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ వద్ద భారీ డ్రైనేజీ పై చెప్పులు కుట్టే దళితులు 20 ఏళ్ల క్రితం నుండి తడికల షెడ్డు వేసుకొని చెప్పులు కుట్టి బతుకుతున్నారన్నారు. డ్రైనేజీ మురుగు తీసేందుకు షెడ్లు అడ్డంగా ఉన్నాయనే నెపంతో సానిటరీ ఇన్స్పెక్టర్ వాటిని తీయించాలని సిబ్బంది పురమయిస్తున్నారన్నారు. శనివారం మున్సిపల్ సిబ్బంది ఒక షెడ్డును బండలను ధ్వంసం చేశారన్నారు. షెడ్లను తొలగించకుండానే డ్రైనేజీని శుభ్రం చేసే అవకాశం ఉన్నప్పటికీ, ఉద్దేశపూర్వకంగా చెప్పులు కుట్టే దళితులను అక్కడి నుంచిపంపేయాలన్న దురుద్దేశమే అధికారులలో కనిపిస్తోందన్నారు. షెడ్లను తొలగిస్తే చెప్పులు కుట్టే దళితుల బతుకులు రోడ్డున పడతాయన్నారు. అంబేద్కర్ చౌక్ రోడ్డు, రాజీవ్ చ%శ్రీ% చౌక్, కొత్త బస్టాండ్, జూనియర్ కాలేజ్ రోడ్డు, వివేకానంద చౌరస్తాతదితర ప్రాంతాల్లో రోడ్డు పక్కన పెద్ద పెద్ద ఇల్లు షాపులు నిర్మించుకున్న వారు డ్రైనేజీలను ఆక్రమించి మెట్లు నిర్మించారన్నారు. డ్రైనేజీలపై నిర్మించిన మెట్లను తొలగించమని మున్సిపల్ అధికారులు ఎందుకు అడగడం లేదన్నారు. డ్రైనేజీలపై మెట్లు నిర్మించడంతో చెత్త చెదారం డ్రైనేజీల్లో పేరుకుపోయి రోడ్లపై వెళ్లే వారికి కంపు కొడుతోందన్నారు. డ్రైనేజీలు ఆక్రమించి మెట్లు నిర్మించిన వారు సంపన్నులు కావడంతో మెట్లు తీయమని అడిగే ధైర్యం మున్సిపల్ అధికారులు శానిటరీ ఇన్స్పెక్టర్కు లేదన్నారు. చెప్పులు కుట్టేవారు పేదవారి కావడంతో డ్రైనేజీ పై షెడ్డు తీయమని వేధిస్తున్నారని విమర్శించారు.ముందుగా డ్రైనేజీలపై నిర్మించిన సంపన్నుల ఇండ్లు, షాపుల మెట్లను తొలగించి, తర్వాత మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ వద్దచెప్పులు కుట్టే వారి షెడ్ల వద్దగల డ్రైనేజీ జోలికి రావాలన్నారు. అంతవరకు దళితుల షెడ్లు తీయమని కోరే నైతికత సానిటరీ ఇన్స్పెక్టర్ మున్సిపల్ అధికారులకు లేదన్నారు. దౌర్జన్యంగా షెడ్లను తొలగించే ప్రయత్నం చేస్తే ప్రజాస్వామ్య పద్ధతిలో వివిధ ఆందోళన రూపాలతో ప్రతిఘటిస్తామని హెచ్చరించారు. సిపిఐ వెంకటేశ్వర్లు, నజీర్, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారుల చట్టంపై అవగాహన కలిగి ఉండాలి: వి రజని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి




**వనపర్తి రాజీవ్ చౌక్ మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రంలోని గ్రామీణ అభివృద్ధి సంస్థలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థఆధ్వర్యంలో వినియోగదారుల చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రతి పౌరుడు కూడా వినియోగదారుల చట్టంపై అవగాహన కలిగి చెల్లించిన రుసుముకు తగిన వస్తువులను, సేవలను పొందాలి అని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ న్యాయమూర్తి వి రజని అంతర్జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా తెలిపారు . వస్తువులను కొనుగోలు చేసిన అదేవిధంగా సేవలను కొనుగోలు చేసిన మనం చెల్లించిన రుసుము కు తగిన నాణ్యతతో కూడిన వస్తువులు కానీ సేవలు కానీ లభించకపోతే వినియోగదారుల కమిషన్ లో ఫిర్యాదు చేయవచ్చు అని తెలిపారు వినియోగదారులు తీసుకున్న వస్తువులపై ముద్రించిన తేదీలు ఎం ఆర్ పి ల ప్రకారం వస్తువులను విక్రయించకపోతే వినియోగదారుడు వినియోగదారుల కమిషన్ లో ఫిర్యాదు చేయవచ్చు అని తెలిపారు వినియోగదారుల కమిషన్ లో ఫిర్యాదు చేయాలి అంటే కచ్చితంగా వస్తువును కొన్న రసీదు ఉండాలని సూచించారు వస్తువులను విక్రయించడానికి తప్పుదోవ పట్టించే మోసపూరిత ప్రకటనలను ఇచ్చిన సంస్థలపై కూడా వినియోగదారుల కమిషన్ లో ఫిర్యాదు చేస్తే వినియోగదారుల రక్షణ చట్టం 2019 ప్రకారం మోసపూరిత ప్రకటనలు ఇచ్చిన వారికి రెండు సంవత్సరాలు జైలు శిక్ష మరియు 10 లక్షల వరకు జరిమానా ఉంటుందని తెలిపారు కార్యక్రమంలో ఆర్ డి ఎస్ అధ్యక్షురాలు చిన్నమ్మ తామస్ సఖి కేంద్రం నిర్వాహకురాలు కవిత సఖీ లీగల్ కౌన్సిల్ డి కృష్ణయ్య పాల్గొన్నారు.

## మాదిగలను మోసం చేసిన నంబర్ వన్ మోసగాడు రేవంత్ రెడ్డి

### - ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కళ్యాణ్ మాదిగ



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్క్ ఎదుట 4 వ రోజు ఎమ్మార్పీఎస్ ఎమ్మెస్ ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన దీక్షలు చెప్పట్టడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కళ్యాణ్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణ చట్టాన్ని ఆమోదించకుండా ఉన్నత ఉద్యోగాల ఫలితాలను వెల్లడించి.. మాలలతో పెట్టుకుంటే తన సీఎం పదవికి ముప్పు వస్తుందని పిరికివాడిలా భయపడి.. మొదటినుండి తనకు అన్ని విధాలుగా అండగా ఉండి రాజకీయంగా ఎదగడానికి బిక్ష పెట్టిన మాదిగ జాతిని మోసం చేసిన మోసగాడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అని ఆయన మండిపడ్డారు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఇచ్చిన ప్రతి నోటిఫికేషన్ లో వర్గీకరణ అమలు చేసి మాదిగ జాతికి న్యాయం చేస్తానని నిండు శాసనసభలో మాట్లాడి నేడు దాన్ని విస్మరించి దగకోర్ ముఖ్యమంత్రిగా మాదిగ జాతిని విస్మరించి మాలలకు ఒత్తసు పలకడం సమంజసం కాదన్నారు ఇట్లాంటి నేపథ్యంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ నేతృత్వంలో నిన్ను రాజకీయంగా భూస్థాపితం చేయడమే లక్ష్యంగా ముందుకెళ్తామని హెచ్చరిస్తున్నారు ఇకనైనా. సోయి తెచ్చుకొని ప్రస్తుత అసెంబ్లీ సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ కు చట్టబద్ధత కల్పించి ప్రతి ఉద్యోగంలో మాదిగలకు రిజర్వేషన్ల వాటా కల్పించాలనరు లేనిపక్షంలో మాదిగల ఆగ్రాహానికి కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ మూల్యం చెల్లించుకోక తప్పదని గుర్తు చేస్తున్నాము ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కన్వీనర్. తిరుమలేష్ మాదిగ. ఎమ్మార్పీఎస్ దామరగిద్ద మండల అధ్యక్షులు బొంబాయి రాములు మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**రేవల్లి మేజర్ న్యూస్ :** రేవల్లి మండల కేంద్రానికి చెందిన కుమ్మరి బాలయ్య (55) అనారోగ్యానికి గురై మృతి చెందారు.ఇట్టి విషయాన్ని రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వాడల పర్వతాలు ఉమ్మడి మండలా ఇన్చార్జ్ సత్య శిలా రెడ్డి దృష్టికి తీసుకుపోయారు.ఆయన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి విషయం చెప్పగా,వెంటనే స్పందించిన ఎమ్మెల్యే.తూడి మేఘా రెడ్డి అభయహస్తం ద్వారా 5,000 రూపాయల ఆర్థిక సహాయం పంపించారు. చనిపోయిన కుమ్మరి బాలయ్య కుటుంబ సభ్యులకు 5,000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని నాయకులు సురేష్ యాదవ్,సుధాకర్ యాదవ్, కూర చందు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు



**ధరూర్ మేజర్ న్యూస్** :మండల పరిధిలోని వానపల్లె గ్రామానికి చెందిన గుడ్డి తిమ్మన్న (44) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు విషయం తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి ఆయన భౌతిక కాయానికి పూలమాలవేసి, నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరి వెంట డి.శేఖర్ నాయుడు,వెంకటేష్ నాయుడు,శ్రీ రాములు, గంజిపేట రాజు, తిమ్మప్ప గౌడ్,ముని మౌర్య,బోరు రాములు, ధరూర్ రవీందర్, ఆంజనేయులు, రంగా స్వామి, కామేష్, తదితరులు ఉన్నారు

## ప్రమాదానికి కారణమైన వ్యక్తిపై కేసు నమోదు

**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ మండలం ఫతేపూర్ గ్రామానికి చెందిన కటికే శివకుమార్ తన మోటార్ సైకిల్ పై ఈనెల 13వ,తేదీన కాకర్ల పహాడ్ గ్రామం నుండి ఫతేపూర్ వెళ్తుండగా ఎదురుగా ఒక కారు అతివేగంగా జాగ్రత్తగా,నడుపుతూ శివకుమార్ మోటార్ సైకిల్ ను ఢీకొట్టగా,తలకు కాళ్లకు గాయాలయ్యాయి ,ప్రస్తుతం శివకుమార్ జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు,ఈప్రమాదానికి కారణమైన కొందుర్గ్ గ్రామానికి చెందిన ముస్తాక్ అహ్మద్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని,శివకుమార్ తండ్రి మొగులాజి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని,దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ విక్రమ్ తెలిపారు.

## సీఎం రేవంత్ రెడ్డిని అగౌరపరిచే విధంగా ఫోటోలు మార్ఫింగ్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని వినతి



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అగౌరపరిచే విధంగా విచక్షణ మరిచి ఫోటోలు మార్ఫింగ్ చేసి పైశాచిక ఆనందం పొందుతూ నిరసన తెలిపిన బి ఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం నాయకులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఎన్ ఎస్ యు ఐ మరియు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం అచ్చంపేట ఎస్సై రమేష్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్యుఐ రాష్ట్ర మాజీ కార్యదర్శి పరిమూల పవన్ యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.అనిల్, మద్దెల శ్రీకాంత్, పంబలి మహేష్, విజ్ఞాన్, దశమి, పాల్గొన్నారు.

## పరీక్షలు పండగల వ్రాయండి : పాఠశాల యాజమాన్యం




**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్న్యూస్:** జిల్లా కేంద్రంలోని శ్రీ సాయి స్కూల్ లో పదవ తరగతి విద్యార్థులకు తొమ్మిదవ తరగతి విద్యార్థులు వీడ్కోలు సమావేశం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల అధ్యక్షులు శేషమ్మ , కరస్పాండెంట్ సాయిలీల మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షలు పండగల వ్రాయండి అని తెలిపారు.విద్యార్థులు అందరూ కూడా పరీక్షలు మంచిగా వ్రాసి ప్రథమ శ్రేణిలో పాస్ కావాలని తెలిపారు.ఉపాధ్యాయులు అన్ని సబ్జెక్టులు నవంబర్ లోనే సిలబస్ పూర్తి చేసి,ప్రతి లెసన్ కు రివిజన్ టెస్ట్ లు పెట్టారు కావున ఆత్మవిశ్వాసం తో ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా వార్షిక పరీక్షలు కూడా సాధారణ పరీక్షల భావించి వ్రాస్తే అందరూ ఉత్తమ మార్కులతో పాస్ అవుతారని అన్నారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బాలప్ప ,అమీనా ,హెచ్.నర్సింహా, భగవంత్ రెడ్డి, విజయ లక్ష్మి,సురేందర్ గౌడ్, రాధాకృష్ణ, రాహుల్, హరీష్, రవికాంత్ , ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** జడ్చర్ల శాసనసభ్యులు అనిరుద్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని, 4వ, వార్డులో సీసీ రోడ్డు పనులు,కాంగ్రెస్ నాయకులు, పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. ఈసందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు జడ్చర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డికి,మాజీ డిసిసి అధికార ప్రతినిధి,కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జ్ దశాంత్ రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,యువజన నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పుట్టినరోజున వేడుకల్లో అభిమన్యు రెడ్డి



**రాజాపూర్ మేజర్ న్యూస్.** ఖానాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు శేఖర్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.బీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి,శాలువా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మృతి



**గండీడ్ మేజర్ న్యూస్:** గండీడ్ మండలం చెన్నాయపల్లి తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మన్య నాయక్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం సాయంత్రం స్వర్గస్తులైనారు. ఆయనకు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు నివాళులు అర్పించారు. ఆదివారం ఆయన స్వగ్రామమైన చెన్నాయపల్లి తండలో అంత్యక్రియలు జరుపనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## చిరుత దాడిలో బర్రెపోతు మృతి



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ గ్రామంలో చెట్టుకింది కథలప్ప వ్యవసాయ క్షేత్రం దగ్గర బర్రె పోతు పై చిరుత దాడి చేసినది, దీనితో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వత్తుగుండ్ల గ్రామానికి చెందిన కొత్త మలే మాణిక్యప్ప శుక్రవారం మధ్యాహ్నము గుండెపోటుతో మృతిచెందిన విషయం విధితమే.ఈ విషయం పై గ్రామ డీలర్ లక్ష్మణ్ నాయక్ చిన్నతండ చందర్ నాయక్లు 5 వెలు, అదే విధంగా హనుమాన్ యువజన సంఘం ఆధ్వర్యంలో 21 వెల ఆర్థిక సహాయంతో పాటు గ్రామ యూత్ ఆధ్వర్యంలో 5 వెలు ఆర్థిక సహాయం అందించారు. ఈ విదంగా ఆర్థిక సాయం అందించి,కొడుకును పోగొట్టుకున్న ఆ కుటుంబానికి గుండె ధైర్యం చెప్పి,అండగా నిలిచారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**బిజినపల్లి మేజర్ న్యూస్:** మండలంలోని ఖానాపూర్లోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. డీఈవోగా విద్యార్థిని జి.జయశ్రీ, ఎంఈవోగా ఎన్.నరేందర్, ప్రధానోపాధ్యాయురాలిగా ఏ.అశ్వితలు వ్యవహరించారు. ఎంఈవో రఘునాథ్ శర్మ మాట్లాడుతూ విద్యార్థులు స్వీయ క్రమశిక్షణతో నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవడానికి స్వయం పరిపాలన దినోత్సవం అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించి ప్రోత్సహకాలను అందజేసినట్లు హెచ్ఎం దెండి రాజారెడ్డి తెలిపారు. విద్యార్థులను అభినందించిన వారిలో పాలెం స్కూల్ కాంప్లెక్స్ జీహెచ్ఎం సయ్యద్ మొయినుద్దీన్, ఉపాధ్యాయులు వెంకటనరసమ్మ, సునీత ప్రతాప్, శ్రీనివాసులు, శాంత, కిరణ్మయి, అరుణ కుమారి, స్నేహలత, అమ్మ ఆదర్శ కమిటి చైర్పర్సన్ కిష్టమ్మలు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ



**గండీడ్ మేజర్ న్యూస్:** జానంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని గొల్లగడ్డ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది అని అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం ఇస్తుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఆశన్న, పంచాయతీ కార్యదర్శి ఫాతిమా బేగం,మాజీ సర్పంచ్ మొగులయ్య గౌడ్,జనార్దన్ రెడ్డి, అనంతయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య విద్యా మందిర్ పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవ కార్యక్రమం



**ధన్వాడ మేజర్ న్యూస్:** స్థానిక శ్రీ చైతన్య విద్యామందిర్ పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. హెడ్మాస్టర్గా ఎర్రగుంట్ల కృష్ణవేణి , డీఈవో గా బాలచందర్ , పిఇటి గా వినయ్ %d% రామలింగేశ్వర అటెండర్గా అరవిందలు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రదానచార్యులు కాశయ్య, ఆచార్యులు భారత్ , చంద్రకాంత్, రవి , రఘు , కల్పన , సరిత , అనసూయ , దీపిక మరియు నరసమ్మ లు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్ న్యూస్:** గోపాలపేట మండలం బుద్దారం గ్రామానికి చెందిన మహమ్మద్ కర్రీము అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు శ్రావణ్ కుమార్ వారి ఇంటికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి మానవతా దృక్పథంతో 2000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు ఈ కార్యక్రమంలో ఏషమోని శేఖర్ బాబు ఎండి గఫార్ ఎండి రహీం ఎండి గౌస్ ఎండి పాషా ఓంకార్ యాదయ్య చాంద్ పాషా మాసూమ్ జహీర్ అజ్జు ఎండి రషీద్ సల్మాన్ ఉప్పరి భాస్కర్ తదితరులు ఉన్నారు

## టైల్స్ కిటికీలు చోరీ

**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అమ్మాపూర్ గ్రామానికి చెందిన కావలి లక్ష్మి నూతన ఇంటి నిర్మాణం చేపట్టింది.ఆ ఇంటికి కావలసిన టైల్స్ కిటికీలు ఇంటి పక్కనే ఖాళీ స్థలంలో పెట్టినారు.ఈనెల 14వ, తేదీన ఉదయం ఎవ్వరు లేని సమయంలో వాటిని గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించడం జరిగిందని, వాటి విలువ దాదాపు రూ.60వేలు ఉంటుందని, అమ్మపూర్ గ్రామానికి చెందిన మాల ఆంజనేయులుపై అనుమానం ఉందని, కావలి లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు,కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ విక్రమ్ తెలిపారు.

## పేకాట స్థావరం పై పోలీసుల దాడులు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్ర సమీపంలో శనివారం సాయంత్రం శాసన్ పల్లి గ్రామ శివారులో కొంతమంది వ్యక్తులు డబ్బులు పందెం పెట్టుకొని పేకాట ఆడుతుండగా, పేకాట స్థావరం పై నారాయణపేట పోలీసులు దాడులు నిర్వహించి 05గురు వ్యక్తులను పట్టుకొని వారి వద్ద నుంచి మూడు ద్విచక్ర వాహనాలు, ఐదు సెల్ ఫోన్లు 2400/- రూపాయల డబ్బులు మరియు 52 పేకా ముక్కలను స్వాధీనం చేసుకోవడం జరిగింది. వీరంతా నారాయణపేట మరియు శాసన్ పల్లి గ్రామాలకు చెందిన వ్యక్తులు, ఇట్టి వ్యక్తులు పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి గేమింగ్ ఆక్ట్ ప్రకారం కేసు నమోదు చేయడం జరిగింది అని నారాయణపేట ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. ఇట్టి దాడిలో హెడ్ కానిస్టేబుల్ నారాయణ కానిస్టేబుల్ లింగమూర్తి, అశోక్, సుధాకర్ మరియు హోంగార్డ్ శ్రీను లు పాల్గొనడం జరిగింది.

## మార్కెట్ యార్డును సందర్శించిన ఎంపీ మల్లు రవి



**కల్వకుర్తి మేజర్ న్యూస్:** కల్వకుర్తి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డును శనివారం నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవి సందర్శించారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ ఉమా మనీలా సంజీ వ్ యాదవ్, వైస్ చైర్మన్ పండిత్ రావు స్వాగతం పలుకుతూ శాలువతో ఘనంగా సత్కరించారు, మార్కెట్ యార్డులోని మౌలిక వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు, అదేవిధంగా మార్కెట్ యార్డులో నూతనంగా షెడ్ల నిర్మాణం కోసం ప్రతిపాదనను పంపించాలని మార్కెట్ అధికారులకు ఆదేశించారు, మార్కెట్ యార్డ్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి ఎల్లప్పుడూ ఉంటుందని ఎంపీ మల్లు రవి పేర్కొన్నారు, తెలంగాణ ప్రభుత్వం రైతుల పక్షపాతి ప్రభుత్వమని ఈ సందర్భంగా ఆయన అన్నారు, సంక్షేమం అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని ఆయన పేర్కొన్నారు, ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ విడతల వారీగా అమలు చేస్తామన్నారు, ప్రజలు ఎవరు అపోహలు చెందాల్సిన అవసరం లేదని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందుతాయని ఎంపీ మల్లు రవి స్పష్టం చేశారు, ఆయన వెంట పార్టీ నాయకులు, మార్కెట్ అధికారులు తదితరులు ఉన్నారు.

## ఆర్టిషియల్ ఇంటెలిజెన్స్‌తో విద్యార్థులకు మేలు- డిఈఓ ప్రవీణ్



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** ఎఫ్ ఎల్ ఎన్ లో వెనకబడ్డ విద్యార్థుల కోసం ప్రాథమిక పాఠశాల రాంనగర్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ (ఎఐ) ల్యాబ్ ను శనివారం జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్ ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మహబూబ్నగర్ జిల్లాలో తొలివిడతగా నేడు 10 పాఠశాలలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ ద్వారా చదువులో వెనుకబడ్డ విద్యార్థుల కోసం ల్యాబ్లు ఏర్పాటు చేయబడ్డాయని డీఈఓ తెలిపారు. ఈ ఈ ల్యాబ్స్ అన్నీ కూడా రాష్ట్ర ప్రభుత్వం మరియు ఏక్ స్టెప్ ఫౌండేషన్ ల సహకారంతో ఏర్పాటు చేయబడ్డాయి. జిల్లా కలెక్టర్ సూచన మేరకు వచ్చే వారంలో మరో 31 పాఠశాలలో కూడా ఈ రకమైన ల్యాబ్స్ ప్రారంభిస్తామని డిఈవో తెలియజేశారు. రాంనగర్ పాఠశాలలో ఏర్పాటు చేసిన తల్లిదండ్రుల సమావేశంలో తల్లిదండ్రుల ముందే ఈ ల్యాబ్ యొక్క ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో ఎ ఏం ఓ దుంకుడు శ్రీనివాస్, సీఎంవో బాలు యాదవ్ ,ఎంఈఓ లక్ష్మణ్ నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అంజలీదేవి ,ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ శ్రీకాంత్, జిల్లా ఆర్పీ నోమేశ్వర్ రెడ్డి,పాఠశాల ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రేవల్లి బొంతగట్టు వద్ద కుప్పకుప్పలుగా చనిపోయిన బాయిలర్ కోళ్లు





**రేవల్లి మేజర్ న్యూస్ :** రేవల్లి గ్రామానికి చెందిన కోళ్ల ఫారం లలో ఇటీవలి కాలం వివిధ వ్యాధులు, ఇతర కారణాల వల్ల చనిపోయిన కోళ్లను రేవల్లి బొంతగట్టు దగ్గర ప్రధానరోడ్డు సమీపంలో ఉన్న కె ఎల్ ఐ కాల్వ మార్గంగుండా తీసుకెళ్లి బహిరంగ ప్రదేశం కుప్పకుప్పలుగ పోస్తున్న సంఘటన వెలుగులోకి వచ్చింది. బొంత గట్టు చుట్టూ పక్కల వ్యవసాయం చేసే రైతులు పెద్దసంఖ్యలో మృతి చెందిన కోళ్లను అక్కడ కుప్పలుగా వేయడం వల్ల వారి వారి పొలాలకు వెళ్ళడానికి తీవ్ర ఇబ్బంది గురుతున్నారు. చనిపోయిన కోళ్ల నుండి వచ్చే తీవ్ర దుర్గంధం తో అ ప్రాంతమంతా వెదజలుతోందని రైతులు, వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. మృతి చెందిన కోళ్లను ఆలా బహిరంగ ప్రదేశం లొ వేయడం వల్ల వాటిని కుక్కలు, అడవి జంతువులు, కాకులు ఎత్తుకెళ్లి ఎక్కడ పడితే అక్కడ తింటున్నవి అని, వాటిని తినటం వల్ల వాటికీ కూడా తీవ్ర వ్యాధులు సోకి మరణించే ప్రమాధం ఉందని అనుకుంటున్నారు. దీనిపై కోళ్ల పారం రైతులు, అధికారులు స్పందించి వాటిని అక్కడి నుండి తరలించడం లేక పెద్ద పెద్ద గోయ్యి లు తీసి పుడిచి పెడితే బాగుంటుంది అని అ ప్రాంత రైతులు చెబుతున్నారు.

# కొనసాగుతున్న రేషన్ అక్రమ బియ్యం దందా

### - పట్టించుకోని అధికారులు - పట్టుబడ్డప్పుడు మాత్రమే తూతూ మంత్రంగా చర్యలు



**అచ్చంపేట, మేజర్‌న్యూస్:** పట్టణంలో రేషన్ బియ్యం అక్రమ దందా నిర్విరామంగా కొనసాగుతుంది. పట్టుబడ్డప్పుడు మాత్రమే అధికారులు తూతు మంత్రంగా చర్యలు తీసుకుంటున్నారు పట్టణానికి చెందిన వ్యక్తి తన బినామీ వ్యక్తులతో ఈ నెల 7వ తేదీన పట్టుబడి ఆ విషయం మరువక ముందే శుక్రవారం అర్ధరాత్రి మళ్లీ సుమారు మూడు టన్నుల రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తూ పట్టుబడ్డాడు. ఎన్నిసార్లు కేసులు అయినా పర్వాలేదు అంటూ అక్రమ రేషన్ బియ్యం దందా అంతా సాఫీగానే యదేచ్ఛగా కొనసాగుతున్న తీరు సర్వత్ర చర్చకు దారి తీసింది అందుకు కారణం అన్ని శాఖల అధికార యంత్రాంగం కళ్ళు మూసుకొని ఉంటున్నారని విమర్శకు దారి తీసింది. రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్నాడన్న సమాచారం అందడంతో రేషన్ బియ్యం తరలిస్తున్న వాహనంతో పాటు ఆ వ్యక్తులను పట్టుకుని స్టేషన్కు తరలించి విచారణ చేస్తున్నారు. పట్టణంలో అక్రమ రేషన్ బియ్యం దందా కొనసాగుతున్న వ్యక్తికి స్థానిక నాయకత్వం అండదండలు సంపూర్ణంగా ఉండడంతో తన వ్యాపారాన్ని ఎన్నిసార్లు కేస్ అయిన సాఫీగా కొనసాగిస్తున్నాడు అన్న విమర్శలు జోరుగా అందుకున్నాయి. అదే అలుసుగా సదర్ వ్యాపారి తన వ్యాపారాన్ని కొనసాగిస్తున్నాడు. అతనికి రేషన్ డీలర్లు కూడా బియ్యాన్ని విక్రయిస్తూ ఉన్నారు ఎలాంటి కష్టతర పరిస్థితుల్లో కూడా ఆయనకు అండగా అధికార పార్టీ నాయకులు ఉన్న రన్న విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికే రెండుసార్లు కేసు నమోదు కాగా మూడోసారి కేసు నమోదు అయితే తప్పక పిడి యాక్ట్ కేసు నమోదు చేయాల్సి వస్తుందని అతనిని తప్పించి వేరే వ్యక్తి పేరు కేసు నమోదు చేయించేలా అధికారులతో పావులు కదుపుతున్నాడు. అన్న విమర్శలు వస్తున్నాయి ఏది ఏమైనాప్పటికీ రేషన్ బియ్యం అక్రమ దందాను నిలువరించాల్సిన బాధ్యత పౌరసరఫరా శాఖ అధికారుల ది, పోలీసులది, ఇప్పటికైనా అధికారులు స్పందించి రేషన్ బియ్యం అక్రమ దందాకు ఫుల్స్టాప్ పెట్టే లా చర్యలు తీసుకోవాలని ప్రజల కోరుతున్నారు.

# ఏఐతో విద్యాబోధన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల పాలిట వరం

### - అదనపు కలెక్టర్ పి అమరేందర్

### - ఏఐ బోధన విద్యార్థుల వ్యక్తిగత అభ్యసన శైలిని మెరుగుపరచడంలో సహాయపడుతుంది

### - డీఈఓ రమేష్ కుమార్

### - 13 పాఠశాలల్లో అట్టహాసంగా ప్రారంభమైన ఏఐ తరగతులు



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) తో విద్యాబోధన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు వరంగా మారనున్నదని నాగర్ కర్నూల్ జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ పి అమరేందర్ అన్నారు. శనివారం తాడూర్ మండలంలోని ఐతోల్ ఎంపీపీ ఎస్ పాఠశాలల్లో ఏఐతో విద్యా బోధన తరగతులను డిఇఓ రమేష్ కుమార్ తో కలిసి అదనపు కలెక్టర్ పి అమరేందర్ ప్రారంభించారు. విద్యార్థుల అభ్యాసన మరింత ఆకర్షణీయంగా, ఇంట్రాక్టివ్ గా నిర్వహించటానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మెరుగ్గా సహకరిస్తుందన్నారు. దీంతో విద్యార్థుల స్థాయిని అంచనా వేస్తూ.. అందుకు తగినట్లు అభ్యాస కృత్యాలు జనరేట్ చేయడంతో విద్యాభ్యాసం పట్ల పిల్లల్లో మరింత ఉత్సాహం పెంచేలా బోధన చేయవచ్చు అన్నారు. విద్యార్థుల కంప్యూటర్ ల్యాబ్ లోఅదనపు కలెక్టర్ ముచ్చటిస్తూ చిన్నారులకు ఉత్సాహమే ప్రేరణగా ఆధారిత విద్యాబోధనను ప్రారంభించారు. కనుక జిల్ పిల్లలందరూ నిరంతరంగా ప్రతిరోజు కంప్యూటర్ ల్యాబ్ ను వినియోగించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలి అన్నారు. తాడూర్ మండలంలోని ప్రాథమిక పాఠశాల ఐతోలు, ప్రాథమిక పాఠశాల మేడిపూర్ పాఠశాలలో ప్రయోగాత్మకంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. ఏఐ ఆధారిత బోధన లో భాగంగా మండలం నుంచి ఒక ఉపాధ్యాయుని ఏఐ విద్యా బోధనలో శిక్షణకు పంపించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఏఐ ఆధారిత విద్య బోధనలో ఉపాధ్యాయుల తీరును సంబంధిత ఎంఈఓ లు పర్యవేక్షిస్తూ కార్యక్రమాన్ని రోజువారీగా సమీక్షించాలని అదనపు కలెక్టర్ పి అమరేందర్ ఆదేశించారు. డీఈఓ రమేష్ కుమార్ మాట్లాడుతూ ఏఐ బోధన తరగతులు, ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం, కృత్రిమ మేధ ద్వారా తరగతులు నిర్వహించడంతో విద్యార్థుల అభ్యసనంలో విద్యార్థుల విద్యా ప్రగతికి దోహదపడుతుందని డీఈఓ రమేష్ కుమార్ అన్నారు. విద్యార్థుల వ్యక్తిగత అభ్యాసన శైలిని మెరుగుపరచడంలో సహాయపడనుందని, విద్యార్థులకు తక్కువ సమయంలో ఎక్కువ నేర్చుకునే అవకాశం లభిస్తుందని డిఇఓ తెలిపారు. విద్యార్థుల బలహీనతలను గుర్తించి, వారి సామర్థ్యాలను మెరుగుపరిచేందుకు టీచర్లు ప్రత్యేక శిక్షణ అందించాలని సూచించారు. ఏఐ టెక్నాలజీ సహాయంతో విద్యార్థులు నేర్చుకునే విధానాన్ని టీచర్లు విశ్లేషించి, వారికి తగిన మార్గదర్శకత ఇవ్వాలని కోరారు. విద్యార్థుల హాజరుశాతం కూడా పెరిగే అవకాశం ఉంటుందని, 2025-26 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరిక పెరిగే ఆస్కారం ఉంటుందని డిఇఓ ఈ సందర్భంగా తెలిపారు. జిల్లావ్యాప్తంగా మొత్తం 13 ప్రాథమిక పాఠశాలలో పైలెట్ ప్రాజెక్టు ద్వారా ఎంపిక చేసి ఏఐ తరగతులను నేడు అటహాసంగా ప్రారంభమైనట్లు డిఇఓ తెలిపారు. అంతకుముందు డిఇఓ రమేష్ కుమార్ మేడి పూర్ ప్రాథమిక పాఠశాలలో ఏఐ తరగతులను ప్రారంభించి విద్యార్థులకు ఏఐ సాంకేతిక పరిజ్ఞానంతో పాఠాలను బోధించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి షర్ఫుద్దీన్, తాడూరు మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## స్పందనకు వందనం

## తనిఖీ చేసిన ఫుడ్ ఇన్స్పెక్టర్ అధికారి





**రాజాపూర్ మేజర్ న్యూస్.** మండల కేంద్రంలో పలు టిఫిన్ సెంటర్లు,ఫాస్ట్ ఫుడ్ సెంటర్,బేకరీ షాప్,లో తనిఖీ చేసి,వాడిన నూనెకు ఇంకొకసారి వాడొద్దని సూచించారు, కొన్ని నమూనాలు సేకరించామన్నారు, పరిశీలిస్తమన్నారు. స్వచ్ఛమైన నీరు వాడాలని,కొన్ని లైసెన్స్ లేని బేకరీలకు నోటీసులు పంపామని తెలిపారు. నూనె గడువు తేదీనీ చూసి వాడాలని తెలిపారు.బెకరిలలో ఎక్కువ రోజులు కలర్ నిలువ చేయవద్దన్నారు. ఫుడ్ ఇన్స్పెక్టర్ ఆఫీసర్ మనోజ్ సూర్య ప్రతినిధితో తెలిపారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్యలో

పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్

గద్వాల జిల్లా :
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు, అయిజ

నారాయణపేట జిల్లా : ఊట్కూర్, మద్దూర్

వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం

నాగర్‌కర్నూల్ జిల్లా :
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల, తిమ్మాజిపేట

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757